RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :134 ఆదివారం , ఆగష్టు 31, 2025, పేజీలు -20 వెల :5/-



# ప్రారభమయిన తెలంగాణ అసెంబ్లీ

- •దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- •మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- •మండలిలో దివంతగత సభ్యులకు సంతాప తీర్మానం
- •ఉభయ సభలు సోమవారానికి వాయిదా

హైదరాబాద్,ఆగస్ట్30 : తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది.అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ——→ 2లో




## తెలంగాణ కేబినెట్
# సంచలన నిర్ణయం

- -రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం
- -సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం
- -ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

## కాళేశ్వరం, బిసి బిల్లు పై
# నేడు చర్చ



మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్30 : అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. 2

# పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

**గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి**
**సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్దమన్న శ్రీధర్ బాబు**

హైదరాబాద్,ఆగస్ట్30 : ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు ——→ 2లో

## మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న**

హైదరాబాద్,ఆగస్ట్30 :మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని- మిగతా2లో

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

- ●ఆయన ఆశయాలు కొనసాగించేందకు కృషి
- ●సురవరం సంస్మరణ సభలో సిఎం రేంవత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్30 : పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు – మిగతా2లో



## జస్టిస్ట సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

**ఆయన గెలుపు అవసరముందని వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్ట్30: ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని - మిగతా2లో



## సిఎం రేవంత్‌తో సిఎస్ భేటీ

హైదరాబాద్,ఆగస్ట్30:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా రావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

- ●ఎరవుఉల కొరతపై విమర్శలు
- ● పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా
- ●కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్దం
- ●బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి – మిగతా2లో

## మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

**ఆయన కుటుంబానికి అండగా ఉంటాం**

**సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్30: జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. – మిగతా20లో



## చైనాకు ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్30: జపాన్‌లో రెండు రోజుల పర్యటనంతరం ప్రధాని మోడీ చైనాకు చేరుకున్నారు. టియాంజిన్‌లో ఆగస్టు 31 - సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంగై సహకార సంస్థ (ఎస్‌సిఓ) శిఖరాగ్ర సమావేశానికి హాజరకానున్నారు. - మిగతా20లో

## ఫెడరల్ కోర్టులో ట్రంప్‌కు ఎదురుదెబ్బ

**ట్రంప్ సుంకాలు చట్టవిరుద్దం**






## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

**మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల**

హైదరాబాద్,ఆగస్ట్30 : రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.

## గోదావరికి పోటెత్తిన వరద



నీట మునిగిన బాసర వీధులు

ఆదిలాబాద్,ఆగస్ట్30(ఆర్ఎన్ఎ):నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జులు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

హైదరాబాద్,ఆగస్ట్30: అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ– (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

–మొదటి పేజీ తరువాయి : మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాము పూర్తి ప్రజాస్వామికంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు అందరికీ పూర్తిస్థాయిలో అవకాశం ఇస్తామన్నారు. తప్పులు చేసినవారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎందుకు అని భారత రాష్ట్ర సమితి నేతలను ప్రశ్నించారు. తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం యూరియా కొరత ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారన్నారు. తమ ఒత్తిడితోనే యూరియా కొంత సాధించినట్లు– వివరించారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. ఆమె పార్టీ నేతలతో కలిసి గన్ పార్క్ వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తోందని వివరించారు. వరదలతో నష్టపోయిన వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అన్ని పార్టీలు ముందుకు రావాలి. కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి రావడం లేదు. ఫామ్ హౌస్‌లో ఉండటంలో అర్థం ఏమిటి? అసెంబ్లీకి రాను.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్‌ను చెప్పమనండని విజయశాంతి అన్నారు.

## మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

–మొదటి పేజీ తరువాయి : గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

# ప్రారంభమయిన తెలంగాణ అసెంబ్లీ

–మొదటి పేజీ తరువాయి : అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987–88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ–డైరెక్టర్‌గా 1988–93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని–కై– ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు– పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

హైదరాబాద్,ఆగస్ట్30: తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ– అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ– హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు–, ఇటీ–వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్డు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు– ఈ సారి అమిర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, అమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమిర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 – 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని–కై–నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

–మొదటి పేజీ తరువాయి : రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరపున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు– వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు–ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ట సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

–మొదటి పేజీ తరువాయి : రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు– వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

హైదరాబాద్,ఆగస్ట్30: శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు– అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు– పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు– వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ–ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు– అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు– అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

వాషింగ్టన్,ఆగస్ట్30(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచ్చింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం.. అమెరికా ఫెడరల్ కోర్టు వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమనిఅమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచ్చింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గణపతి నిమర్జనానికి పకడ్బంది ఏర్పాటు

-ఎలాంటి అవాంఛ సంఘటనలు చోటు ఇవ్వకూడదు..
-ప్రశాంతంగా సౌకర్యంగా గణేష్ నిమర్జనం..
-నిమర్జనానికి ప్రజలందరూ సహకరించాలి..
-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)





ఎంతో నిష్టతో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుని నిరమర్జనానికి పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద తగు ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్,పోలీస్ యంత్రాంగంతో స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ,తొమ్మిది రోజులు భక్తి శ్రద్ధలతో పూజలు అందుకున్న గణపతి నిమర్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు.పెద్దపల్లి ప్రాంత ప్రజలు సకాలంలో ఒక క్రమ పద్ధతి పద్ధతి పాటించి నిమర్జన ప్రక్రియను పూర్తి చేసుకుంటూ అధికారులకు సహకరించాలని కోరారు.ఎలాంటి అవాంఛ సంఘటనలకు తావివ్వకుండా భక్తి శ్రద్ధలతో నిమర్జనం జరుపుకోవాలని తెలిపారు.అధికారులు పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గణేష్ నిమర్జనం సాఫీగా సాగే విధంగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏ.సి.పి గజ్జి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఎ.ఈ సతీష్,సి.ఐ ప్రవీణ్,ఎస్సై లక్ష్మణ్ రావు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 30 తెలంగాణ పత్రిక





పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను శనివారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు GHMC డిప్యూటీ కమిషనర్ సురేష్, AMHO డాక్టర్ విజయ్, DE కృష్ణవేణిలతో కలిసి పరిశీలించారు. నిమజ్జన వేడుకల్లో భారీగా భక్తులు పాల్గొనే అవకాశం ఉండడంతో, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. దారి పొడవునా లైట్లను ఏర్పాటు చేయాలని, పెద్ద విగ్రహాల కోసం క్రేన్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# కొండ సుజాతకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవార్డు

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త,గౌడ సంఘం మహిళా నాయకురాలు కొండ సుజాతకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవార్డు లభించింది.ఈ అవార్డును మాజీ మంత్రి,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమన్న చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సమాజానికి, ముఖ్యంగా గౌడ సామాజిక వర్గానికి సుజాత చేసిన సేవలను కొనియాడారు.విద్య,మహిళా సాధికారత,సామాజిక కార్యక్రమాల్లో ఆమె కృషి అభినందనీయమన్నారు.గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమన్న మాట్లాడుతూ,సుజాత వంటి మహిళా నాయకురాళ్లు సంఘంలో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ అవార్డు ఆమెకు మరింత స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అవార్డు అందుకున్న కొండ సుజాత మాట్లాడుతూ తనకు ఈ గౌరవం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.గౌడ సంఘం,శ్రీనివాస్ గౌడ్,సోమన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.సుజాతకు అవార్డు లభించడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# ఆక్రమణలు ఆగేదెలా?

-నాళాలు ఆక్రమించి కట్టడాలు చేపట్టిన వారిపై చర్యలు ఎలా?
-మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా నాళాల వ్యవస్థను పునరుద్ధరించాలి?

(తెలంగాణ పత్రిక)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా నుండి జీవదాన్ పాఠశాలకు వెళ్లే దారిలో గల 40 ఫీట్ల పొడవైన నాలాను ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టారని దీనివల్లనే వర్షాలు పడినప్పుడు రోడ్లపైన నీళ్లు నిలిచిపోయి ఆ నీళ్లే ఇళ్లలోకి వచ్చి ప్రజలు ముంపు బారిన పడే విధంగా చేస్తున్నాయని కామారెడ్డి శ్రేయస్సును ఆకాంక్షించే ప్రజలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా 40 ఫీట్ల రోడ్డు ఎక్కడ ఉందని ప్రశ్నించారు.జిల్లా కలెక్టర్ మరియు యంత్రాంగము ఒకసారి సందర్శించి 40 ఫీట్ల నాలాలలో ఎలాంటి ఆక్రమణలు జరిగాయో చూడాలి అని అన్నారు.వర్షాలు పడ్డప్పుడు మాత్రమే స్పందించే యంత్రాంగము దీనికి కారకులైన వారి పైన చర్యలు తీసుకోవడంలో విఫలమైంది ప్రత్యక్ష నిదర్శనంగా నాలాపైన పెద్ద పెద్ద భవనాలు కట్టినట్టుగా కనిపిస్తున్నప్పటికీ ఆ వైపు తొంగి చూడడానికే అధికార యంత్రాంగము భయభ్రాంతులకు గురి అవుతున్నారు.కోట్లాది రూపాయల ఆస్తి నష్టం నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో సంభవించింది దానికి ప్రత్యక్ష పరోక్ష కారకులు అధికార యంత్రాంగమే ఇప్పటికైనా చిత్తశుద్ధితో మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా నాలాలను ఒకసారి ప్రత్యక్షంగా తనిఖీ చేసి ఆక్రమించిన వాటి యొక్క భవనాలను తొలగించినట్లయితే భవిష్యత్తులో కామారెడ్డికి ఎంతో ముప్పును తప్పించిన వారవుతారు దీనికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించి కామారెడ్డి అభివృద్ధిని కాంక్షించే ప్రజల సమస్యలను తొలగించే వారిగా ముందుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలు పాల్గొనడం జరిగింది.

# యూరియా కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి అగ్రికల్చర్ కమిషనరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

-రైతుల కోసం పోరాడితే అరెస్టులు చేయడం సిగ్గు చేటు
-రైతులకు యూరియా అందే వరకు పోరాటం ఆగదు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 30 :-




యూరియా కావాలని రైతుల పక్షాన ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అగ్రికల్చర్ కమిషనరేట్ కార్యాలయంలో అరెస్టు చేసి, తరలించడం ప్రభుత్వానికి సిగ్గు చేటు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.....మీరు ఎన్ని ఆంక్షలు విధించిన, ఎన్ని కుట్రలు చేసిన రైతుల పక్షాన పోరాడటం ఆపము.. వారికి యూరియా అందే వరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.

# అనంతపల్లి స్కూల్ కు వాటర్ ప్యూరిఫైర్ అందజేసిన

-అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేర్మెన్ నాయని అంజలి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,30)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు త్రాగునీటికి సమస్య ఉందని తెలుసుకొని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాయని అంజలి,21 లీటర్ల వాటర్ ప్యూరిఫైర్ ను స్కూల్ కు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జి. గురుదేవ్, ఉపాధ్యాయుడు వి. రాజశేఖర్, విద్యార్థులు, ఉన్నారు.

## సుల్తానాబాద్ పురాతన ఆలయంలో దొంగల బీభత్సము

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు30 (తెలంగాణ పత్రిక)



సుల్తానాబాద్ పట్టణంలోని మిట్టపల్లి గుడిలోని పురాతన శివాలయంలో అర్ధరాత్రి దొంగల బీభత్సము సృష్టించారు. శుక్రవారం అర్ధరాత్రి శివాలయం గేటు తెరిచి గుడిలోని తాళాలు పగల కొట్టి హుండీ,బీరువా తాళాలను పగలగొట్టి నగదుతో పాటు దేవాలయంలోని సామాన్లను దోచుకుపోయారని స్థానికులు పోలీసులకు సమాచారము ఇవ్వడంతో సుల్తానాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.ం

## లక్షెట్టిపేట కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ పట్టా

లక్షెట్టిపేట, ఆగష్టు30(తెలంగాణ పత్రిక)




లక్షెట్టిపేట ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ అతిథి అధ్యాపకుడు సతీష్ కుమర్ కంప్యూటర్ విభాగంలో డాక్టరేట్ పట్టా కోసం పి. హెచ్. డి వైవా పూర్తి చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. మహాత్మా సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. హర్యానా రాష్ట్రానికి చెందిన నీలం విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డా అమరావతి పెనగంటి గారి పర్యవేక్షణలో " దివ్యాంగుల కోసం అనుకూల సాధనాలను అభివృద్ధి పరచడంలో కృత్రిమ మేధపాత్ర" అనే అంశంపై పి.హెచ్.డి. పరిశోధన చేశారు. దీనికి సంబంధించిన ఫైనల్ వైవా శనివారం జరిగింది. ఇది సఫలీకృతం అయినట్లు యూనివర్శిటీ వర్గాలు తెలిపాయి. వీరి పరిశోధన ద్వార ముఖ్యంగా ఆటిజం పిల్లల్లో కృత్రిమ మేధ ద్వారా పెరుగుదలని సులభతరం చేయొచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది సతీష్ కి అభినందనలు తెలిపారు.

## వినాయక మండపాలలో పర్యవేక్షించిన కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మండప నిర్వాహకులతో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ,ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని తెలిపారు. మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి సూచనలు తీసుకోవాలని కోరారు. ఎవరైనా పోలీస్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, వినాయక నిమర్జన కార్యక్రమాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని ఎస్ఐ మాధవ రెడ్డి అన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 30



ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో కళలు, విజ్ఞాన శాస్త్రాల తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరిగెల అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ హాజరై విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించారు.తన ప్రసంగంలో డా. అరిగెల అశోక్ మాట్లాడుతూ తెలుగు మన మాతృభాష.ఇది మన సంస్కృతికి, వారసత్వానికి ప్రతీక. భాష మన గుర్తింపు కాబట్టి ప్రతి ఒక్కరూ తెలుగు భాషను ప్రేమించాలి, అభివృద్ధి చేయాలి అని పేర్కొన్నారు.కళాశాల అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ శ్రీనివాస్ తెలుగు శాఖ అధిపతి కొక్కుల సురేందర్ ఎన్ సి సి అధికారి రాజు, అంకం గోవర్ధన్ డాక్టర్ సాయి మధుకర్, చెవుల స్వరూప రాణి, మహేష్ ,విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో తెలుగు సాహిత్యం, భాషా గొప్పతనం పై అవగాహన కల్పించారు.

## భారతి నగర్ డివిజన్‌లో వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా భారతి నగర్ డివిజన్‌లో కొలువుదీరిన గణనాథులను కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి దర్శించారు. ఏం.ఐ.జీ బి పార్కు, సి పార్కు, జవీద్ పార్కు, నవ భారత్ పార్కుల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులంతా భక్తి భావంతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నవరాత్రులు ప్రజల్లో ఐక్యత, సత్సంకల్పం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని సమాజంలో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని ఆకాంక్షించారు.డివిజన్ అంతా గణనాథుని నామస్మరణతో మార్మోగిపోతుండగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా మరల రెండవసారి ఎన్నికైన కురిమెల్ల శంకర్ గారు

(తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, నిబద్ధతగల జర్నలిస్టుల తోటి నియమించడం జరుగుతుందిద ఉత్సాహంతో ఉన్న ప్రతి జర్నలిస్టుకి తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ అక్కున చేర్చుకుంటుంది త్వరలో జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడును కురిమెల్ల శంకర్ తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, నాయకులు పంపిణీ చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు వారు శనివారం ఉదయం ముగ్గురు లబ్ధిదారులు 1.సీపతి మల్లేష్ 60,000 2.సానా కళావతి 50,000 3.చీరినేని రాకేష్ 18,000 మొత్తం 1.28 లక్షల రూపాయల విలువ గల సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని పేదలకు ప్రభుత్వమే మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గణేశుడికి పూజలు నిర్వహించిన కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు



కూకట్‌పల్లి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి గోపాల్ నగర్ లోని రోడ్డు నెంబర్ 4సీ మండపంలో కొలువుదీరిన వినాయకుడిని కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా జీ.భానుప్రకాశ్ చేతుల మీదుగా గంధం రాజు 35 వేల రూపాయలను ఉత్సవ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలను కాలనీలో ఏటా సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకోవడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో గంధం నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంధం పృద్వి, గంధం నారాయణరావు, మోటేపల్లి శివకుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా వీధి లైట్ల ఏర్పాటు

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వీధి లైట్లు ఏర్పాటు చేశామని గ్రామ పంచాయతీ ఈవో రాహుల్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన గ్రామంలోని పలు కాలనీలలో ఉన్న స్తంభాలకు విద్యుత్ దీపాలను పెట్టించారు. ఇటీవల కొట్టిన భారీ వర్షాలకు రాత్రివేళ వీధి లైట్లు వెలగకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు తెలిపారని అన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని స్తంభాలకు కొత్త విద్యుత్ లైట్లు బిగింప చేశామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం

సంగారెడ్డి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెప్టెంబర్ ఒకటవ తేదీన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒకటి ముప్పై గంటల వరకు అధికారులు ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలు స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## గణేషుడిని పూజిస్తే సకల శుభాలు, సిరిసంపదలు సమకూరుతాయి : అల్లూరి

కూకట్‌పల్లి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)



విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల శుభాలు, సిరిసంపదలు సమకూరుతాయని మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన మండపాలను ఆయన పార్టీ నాయకులతో కలిసి సందర్శించి గణేశుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, సాంప్రదాయబద్ధంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవడం శుభ పరిణామమన్నారు. ఏకదంతుడిని భక్తిశ్రద్ధలతో కొలిచి స్వామివారి ఆశీర్వాదం, ఆశీస్సులు పొందాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను చాటిన పలువురిని అల్లూరి రామరాజు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి మణిభూషణ్ చారి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎన్ ఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 30:-







ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతికా బేగం అధ్యక్షతన. ఎన్ ఎస్ ఎస్ ఏ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ జక్కుల శ్రీకాంత్ చదువుకుంటున్న విద్యార్థినిలకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించారు. సందర్భంగా డాక్టర్ జక్కుల శ్రీకాంత్ మాట్లాడుతూ. క్యాన్సర్ వ్యాధి సోకడానికి కారణాలు. వేడి వేడి పదార్థాలు తినడం మత్తు పానీయాలు అతిగా ప్లాస్టిక్ లో తినే పదార్థాలు వాడడం. ప్లాస్టిక్ ప్లేట్లలో అన్నం తినడం. మద్యపానం ధూమపానం. ఫ్రిజ్లో నిలువ ఉంచిన పదార్థాలు అధికా రసాయన పురుగుల మందులు వాడడం వల్ల కూరగాయలు వల్ల క్యాన్ విపరీతంగా రోజు..రోజుకి విషయ వలయంగా మారుతుందని. దేశంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. క్యాన్సర్ లో చాలా రకాల క్యాన్సర్ వ్యాధులు ఉంటాయని. ముందు జాగ్రత్తగా. పాటించాలని విద్యార్థులను ఉపాధ్యాయులను కోరారు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. క్యాన్సర్ వస్తే ఆ వ్యాధి లక్షణాలు ఏ విధంగా గుర్తించొచ్చు క్యాన్సర్ వచ్చినా మొదట్లోనే డాక్టర్లను సంప్రదిస్తే వ్యాధి ఎక్కువ కాకుండా నివారించవచ్చు అని అన్నారు. ముందు జాగ్రత్తగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ యాకూబ్ అలీ. పృథ్వీరాజ్. వైస్ ప్రిన్సిపాల్ రఘు. గణపతి. చంద్రకాంత్ రేఖా స్వప్న సోని. పూనమ్. కూనల్. నరేష్. శ్రీనివాస్. స్వామి. బోధన. బోధనేతర సిబ్బంది. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లపై సంచరిస్తున్న పశువులను బంజరు దొడ్డిలోకి తరలింపు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 30 :-



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో... ప్రధానం రోడ్డుపై సంచరిస్తున్న 10 పశువులను... గ్రామ పంచాయతీ ఈవో సురేష్ తమ సిబ్బందితో... గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బంజరు దొడ్డి లోకి తరలించడం జరిగింది... ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు... రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా... రోడ్డుపై సంచరిస్తున్న పశువులను బంజరు దొడ్డిలోకి.. తరలించామని... పశువుల యజమానులు ప్రతి ఒక్కరు తమ పశువులను ఇళ్లలోనే కట్టి ఉంచాలని.. ఒకవేళ మొదటిసారి పశువులు రోడ్డుపై కనబడితే తీసుకువచ్చి బంజరు దొడ్డిలో వేయడం జరుగుతుంది... యజమాని పశువును తీసుకు వెళ్లడానికి 2000 జరిమానా కట్టవలసి ఉంటుంది... రెండవసారి పశువును రోడ్డుపై కనబడితే తీసుకువచ్చి బంజరు దొడ్డిలో వేయడం జరుగుతుంది.. ఆ పశువును విడిపించడానికి ఆ పశువు యజమాని 5000 వేల రూపాయలు జరిమానా కట్టవలసి ఉంటుంది... ఒకవేళ మూడోసారి పశువు రోడ్డుపై కనబడితే... ఆ పశువును యజమానికి ఇవ్వడం జరిగిందని.. దానిని ఉన్నతాధికారుల సూచనల ప్రకారం వేలం వేయడం జరుగుతుందని... ఈవో తెలిపారు... ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై రవీందర్ , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేగామా గ్రామాన్ని సందర్శించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య

-మీ సమస్యలు మంత్రిగా దృష్టికితీసుకెళ్తా
-బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్
-అధైర్య పడకండి అండగా ఉంటాం
- జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఆగష్టు 30 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్హత్నూర్ మండలంలోని దేగామ గ్రామంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో కలిసి గ్రామాన్ని సందర్శించరూ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు గ్రామస్తు ఆడే గజేందర్ దృషికి తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ముంపుకు గురైన ఇళ్ళను అలాగే రైతుల సమస్యలను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్తా అన్నారు.త్వరలోనే మీ సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## ప్రజాసేవలో నిబద్ధత కలిగిన నాయకుడు మాగంటి గోపీనాథ్

-కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 30:




అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో భాగంగా శనివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానంపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాగంటి గోపీనాథ్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన, ప్రజాసేవలో నిబద్ధత గల నాయకుడు అని తెలిపారు. 1983 నుండి రాజకీయాల్లో చురుకుగా పనిచేస్తూ, అంచెలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ కృషి విశేషమని గుర్తుచేశారు. పార్టీ సభ్యత్వ నమోదు, బూత్ కమిటీలు వంటి కార్యక్రమాలను ఎప్పుడూ వేగంగా పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తలు, అభిమానులను సొంత ఖర్చుతో ఆదుకొని ముందుకు నడిపించిన ప్రజా నాయకుడని కొనియాడారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో అన్ని ఎమ్మెల్యేలను జట్టుగా చేర్చి, తమ లాంటి నాయకులను ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మాగంటి గోపీనాథ్ మరణం బిఆర్ఎస్ పార్టీకి, జూబ్లీహిల్స్ ప్రజలకు తీరని లోటు అని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.

## బసవేశ్వర్ గణేష్ మండపం వద్ద బహుమతులు ప్రధానం

-దాత దిలీప్ పటేల్

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 30.





కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామంలో శ్రీ బసవేశ్వర గణేష్ మండపం వద్ద వినాయకునికి శ్రీ బసవేశ్వర గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ధూప దీప నైవేద్యాన్ని సమర్పించారు.అనంతరం డీజే ఆటపాటలతో చిన్నారులు దాండియా పాటపై నృత్యం చేశారు. చిన్నారులు కోలాట రూపంలో దాండియా పాటపై నృత్యం చేస్తూ గ్రామస్తులకు ఆనందపరిచి వారిలో ఉన్న నైపుణ్యాన్ని గ్రామస్తులకు ఆకర్షించే విధంగా పాటపై కోలాటాల ద్వారా నృత్యం చేయడంతో చిన్నారులకు దిలీప్ పటేల్ ఆయన వంతుగా బుక్స్ పెన్నులు బహుమతులుగా గణేష్ మండపం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్ పటేల్ మాట్లాడుతూ.... చదువులతో పాటు సాంస్కృతిక రంగంలో చిన్నారులు నైపుణ్యతను చాటాలన్నారు. దాత అయినటువంటి దిలీప్ పటేల్ కుటుంబానికి బసవేశ్వర గణేష్ మండలి నిర్వాహకుల తరుపున, వినాయకుని తరఫున ఎల్లవేళల ఆయు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయనను దీవించారు ఈ కార్యక్రమంలో బసవేశ్వర గణేష్ మండలి పెద్దలు దండు గోపి గంగోళ్ల తేజ మస్తాన్ మండపం నిర్వాహకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పేరుకే ఎం ఎన్ ఆర్ యూనివర్సిటీ కాలేజ్ చదువు సంధ్య లేదు

-ఫీజులు మాత్రం ఎక్కువ కావాలి
-లెక్చరర్ ఆడితే మాకు తెలియదు అంటారు.
-ఎవరి బాధ్యత ఎం ఎన్ ఆర్ బాసులు ఎవరు..

సంగారెడ్డి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

ఫార్మసీ కాలేజీలకు అదుపు లేకుండా పోయింది చిన్నపిల్లలకు నిలబెట్టినట్టు పాఠశాలల్లో నిలబెడతారు అలాంటి వేషధారణ ఎమ్మెన్నార్ కళాశాలలో వెలుగు చూసింది. పెద్దవారైనా గ్రాడ్యుయేషన్ చేస్తున్నటువంటి విద్యార్థులకు క్లాస్ రూములకు రానివ్వకుండా పిల్లలను విద్యార్థులను రోడ్డు మీద కళాశాల బయట ఎట్లా నిలబెడతారు అని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. గ్రాడ్యుయేషన్ చేస్తున్నటువంటి విద్యార్థులను కూడా చిన్న చూపు చూస్తున్న వైనం.. ఇక డాక్టర్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థుల గోశా ఆగమోగమంగా ఉంది నెల రోజులైనా కాలేజీకి పిలవరు, ఏమన్నా అంటే ఎగ్జామ్స్కు ప్రిపేర్ హాలిడేస్ అంటారు. అదే కాలేజీల్లో చదువుకోవడానికి రాదా ఇంటి దగ్గరనే చదువుకోవాలా పర్సనల్గా మారింది. పామిడి




విద్యార్థులను గ్రూపులుగా మార్చి ప్రజెంటేషన్ ఎగ్జాం చేశారు. దానికి ఒక పెద్ద ఫైలు దానికి సంబంధించినవి ఒకే నెట్ షాపులో తీసుకోవాలి వారు చెప్పిందే వేదం. లేదనుకుంటే ఉస్మానియాకు యూనివర్సిటీకి తోలుక పోవాలంటే విద్యార్థులకు బస్సు పెట్టి తోల్కపోవలసిన బాధ్యత కాలేజి వారికి ఉంటుంది. టైం తెల్వది ఎక్కడ రావాలో తెలువది విద్యార్థులకు ఆగమచారంగా ప్రజెంటేషన్ రోజు టైం తెలువకుండా ప్రొద్దున్నే రండి 10 గంటలకు అంటే ఐదు గంటల వరకు ప్రజెంటేషన్ ఇవ్వడమే కుదరలేదు. ఇలాంటి ప్రిన్సిపాల్స్ గాని ఇలాంటి లెక్చరర్స్ గాని ఉన్నట్లయితే ఎం అన్నారు సంగతి ఏమిటని ప్రశ్నార్థకంగా మిగిలింది. గ్రూపులుగా చేసి విద్యార్థుల మధ్య చిచ్చులు పెట్టినటువంటి ఉపాధ్యాయులను ఏమనాలి ప్రిన్సిపల్స్ గాని లెక్చరర్స్ గాని ఏం చేస్తున్నారని సమస్యగా మారింది. ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామ్ లేదా ఫీజులు కట్టిన ఇప్పటివరకు హాల్ టికెట్లు లేవు. ఎగ్జామ్స్ ఏమో 7 వ తేదీ 8వ తేదీ అంటారు కానీ ఇప్పటివరకు ఫీజులు కట్టిన వారికి కూడా హాల్ టికెట్లు లేవ. ఇకనైనా ఎమ్మెన్నార్ కళాశాల యాజమాన్యం విద్యార్థులను పట్టించుకోని సక్రమమైన పద్ధతిలో నిలబెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు ఫీజుల కోసమే కాకుండా విద్యార్థుల కోసం శ్రద్ధగా చూపి వారిని ఒక రోల్ మోడల్ గా మార్చే విధానాన్ని తెలుసుకోవాలని లేదంటే ఆందోళనలు చేసే ఆస్కారం ఉంటుందని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.

## జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో నాలుగు పథకాలు సాధించిన మందమర్రి పట్టణానికి చెందిన యువకుడు.



మందమర్రి టౌన్ ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక )

జాతీయస్థాయిలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన యువకుడు విష్ణు నాలుగు మెడల్స్ ను సొంతం చేసుకున్నాడు ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాజశేఖర్, జీకే జిమ్ కోచ్ యజమానులను మెడల్ సాధించిన పేగంబరం విష్ణు అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ. హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి ఐసిఎన్ బిల్డింగ్ కేటగిరీలలో జీకే ఫిట్నెస్ హబ్ యూని సెక్స్ జిమ్ ట్రైనర్ విష్ణు నాలుగు పథకాలను సాధించాడని నేటి యువతకు పేగంబరం విష్ణు మార్గదర్శకుడని అన్నారు యువత ఫిజికల్ ఫిట్నెస్ పై దృష్టి సారించాలని భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పథకాల విజేత విష్ణు మాట్లాడుతూ పట్టణంలోని జీకే ఫిట్నెస్ హబ్ యూని సెక్స్ జిమ్ వలననే ఫిట్నెస్ సాధించి బాడీ బిల్డింగ్ లో పథకాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా జిమ్ యజమానులు బింగి రాజన్న, వినయ్ కుమార్, శివ లను ఎస్ఐ తదితరులు అభినందించారు.

## బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి: మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్







లక్షెట్టిపేట, ఆగష్టు30(తెలంగాణ పత్రిక)

బాధితులు, ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్., గారు పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ గారు లక్షెట్టిపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ గారికి పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా డిసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని డిసిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన డీసీపీ గారు సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని డీసీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్షెట్టి పేట్ సిఐ రమణ మూర్తి , ఎస్.ఐ సురేష్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు తరలి వెళ్ళిన మంచిర్యాల జిల్లా మాల మహానాడు నాయకులు



మందమర్రి టౌన్ ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు. జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్.రాష్ట్ర అధ్యక్షులు,పిల్లి సుధాకర్, నాయకత్వంలో. హైదరాబాద్ బోరబండ లో జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశానికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్, ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు హైదరాబాద్కు తరలి వెళ్లడం జరిగింది.నక్క శ్రీనివాస్‌లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. పాల్తపు శంకరయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు. పైడిమల్ల నర్సింగ్, రాష్ట్ర అధికార ప్రతినిధి. బొజ్జ శరత్,రాష్ట్ర నాయకులు. నాగుల దుర్గయ్య, జిల్లా కార్యదర్శి. శీలం వెంకటేష్.,జైపూర్ మండల అధ్యక్షుడు. దాసరి రామన్న, మందమర్రి పట్టణ అధ్యక్షుడు. దాసరి అనిల్, పట్టణ యూత్ అధ్యక్షులు. కోక్కల రమేష్,లు ఉన్నారు.

# శివ కేశవాలయం లో మహా అన్నదాన వితరణ







వాంకిడి,ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోగణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శివాలయం గణేష్ మండలి ఆధ్యర్యంలో శనివారం మధ్యాహ్నం 1గంటలకు వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. ముందుగా భక్తులు 11 గంటలకు గణపతి దేవునికి ప్రసాదాన్ని సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ మరియు ఎస్సై దుర్గం మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి మహా ప్రసాదాన్ని భక్తులందరికీ అందజేశారు. మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ,వాంకిడి గ్రామపంచాయతీ సిబ్బంది,పోలీస్ సిబ్బంది , గ్రామ పెద్దలు,మహిళలు మరియు యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిందించారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

-సిపిఐ నాయకులు డిమాండ్



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 30.

కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ మధు సమర్పించారు.ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ.విట్టల్ గౌడ్ మాట్లాడుతూ.... గత రెండు రోజుల నుంచి ఉమ్మడి మండలలాలో భారీ వర్షాలు కురవడంతో పంట పొలాలు, సోయా రైతులు నష్టపోవడం జరిగిందన్నారు. పోతంగల్ మండలంలోని మంజీరా నది పక్కన ఉన్న గ్రామాలన్నీ నీటిలో మునిగిపోవడం జరిగిందన్నారు. మంజీర ప్రాంతం పక్కనున్న పంటపొలాలు పూర్తిగా నష్టపోయారని అధికారులు పంట పొలాలను వెళ్లి సర్వే చేసి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఎకరానికి 30 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. భారీ వర్షాలతో రోడ్లు కొట్టుకుపోయాయని వెంటనే వాటిని పునర్దించాలన్నారు నీటిలో మునిగిపోయిన ఇండ్ల యజమానులకు ప్రభుత్వం నిత్యవసర సరుకులు వెంటనే పంపిణీ చేయాలన్నారు. సహాయక చర్యలు చేపట్టి ఇటు ప్రజలను అటు రైతాంగాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్ బుడాల రాములు నాగేష్ లాలయ్య భీమ్రావు తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతి పొందిన ఎస్జిటి ఉపాధ్యాయుల స్థానంలో వెంటనే విద్యా వాలంటీర్లు నియమించాలి

-ఎస్జీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం.

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,30 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా మార్పులు తీసుకొస్తున్న విషయం చాలా హర్షించదగిన అంశం ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల పట్ల అధికారం చేపట్టినప్పటి నుండి 11,000 మంది ఉపాధ్యాయులను డీఎస్సీ ప్రక్రియ ద్వారా నియమించడం జరిగింది . అదేవిధంగా 12 సంవత్సరాలుగా బదిలీలు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులందరికీ బదిలీలు కల్పించి వారి ఇబ్బందుల నుండి దూరం చేసిన విషయం ఎల్లప్పుడూ గుర్తుండేలా చేసిన విషయాన్ని మరువలేనిది. కేవలం బదిలీలే కాకుండా అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులందరికీ ఎన్నడూ లేని విధంగా ఒకే సంవత్సరంలో రెండుసార్లు పదోన్నతులు కల్పిస్తూ ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంపొందించిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పదోన్నతులు జరుగుతున్న క్రమంలో ఎస్జిటి ఉపాధ్యాయులుగా ప్రాథమిక విద్య వ్యవస్థకు సేవలందించి ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో ఈనెల 26 వరకు పనిచేసి అర్హత కలిగిన వివిధ కేటగిరిల్లో పదోన్నతి పొంది ప్రాథమిక పాఠశాలను వదిలి వెళ్ళటం జరిగింది. మరి ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు నష్టం కాకుండా వీరి స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రతి పాఠశాలకు వ్యాయమ ఉపాధ్యాయులను కాంట్రాక్టు పద్ధతిన నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన క్రమంలో ప్రాథమిక పాఠశాలలకు కూడా వ్యాయమ ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు చేపడుతూ ఏ విద్యలో రాణించాలన్న పునాది ప్రాథమిక పాఠశాలలే కావున వీటి నుండే పునాది బలంగా నిర్మించాలని అందుకనే ప్రతి ప్రాథమిక పాఠశాలకు వ్యాయమ ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ జి టి యు రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అరికెల వెంకటేశం తెలిపారు




## బోథ్ గుడుంబా స్థావరాలపై దాడి.....ముగ్గురిపై కేసు నమోదు

-ఎస్ ఐ శ్రీ సాయి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఆగష్టు 30 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని బాబెర, నిగిని, కంటెగాం గ్రామాలలో విశ్వసనీయ సమాచారం మేరకు గుడుంబా స్థావరాలపై బోథ్ పోలీసులు దాడి చేసి పలువురిని పట్టుకున్నారు. ఎస్ ఐ శ్రీ సాయి తెలిపిన వివరాల ప్రకారం. బాబెర గ్రామానికి చెందిన రాథోడ్ ఉత్తమ్, నిగిని గ్రామానికి చెందిన ఆడె గన్య, కంటెగాం గ్రామానికి చెందిన ఆడె దత్తు అనే వ్యక్తులు అక్రమంగా గుడుంబా కలిగి ఉన్నారని వారిపై కేసులు నమోదు చేశామన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



గంగాధర, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):

అనారోగ్యంతో బాధపడుతున్నా, ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) నిజమైన భరోసా అవుతున్నదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ క్రింద రూ. 22,56,500/- ఆర్థిక సహాయం మంజూరైందని, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం గంగాధర మండలం మధురానగర్‌లోని ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆపదలో ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, బుర్గు గంగన్న, సాగి అజయ్ రావు, సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, రెండ్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గరికంటి కరుణాకర్, ముచ్చ శంకరయ్య, దొమకొండ మహేష్, మల్లయ్య, శంకర్, మ్యాక వినోద్, ఎమిరెడ్డి నాగేంద్రర్, శ్రీనివాస్, మంత్రి మహేందర్, పవుల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో అధికారుల సమావేశం

-ఎంపీడీఓ సత్యానంద్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఆగష్టు 30 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ ఇచ్చోడ మండలాలకు చెందిన అధికారులు, అఖిల పక్ష నాయకులతో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అఖిల పక్ష నాయకులతో ప్రజా ప్రతినిధులతో చర్చించారు. త్వరలో జరుగనున్న పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ గురించి మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్ష నాయకుల అభిప్రాయాలు తీసుకున్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ గురించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, మాజీ ఎంపీపీ, ఎంపిటిసి జడ్పిటిసి పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, నాయకులు పలు పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైకోడ్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం



సంగారెడ్డి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు కవి గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు ,పదాలు, పాటలు ,పద్యాలు, కథలు ఆటల వంటి కార్యక్రమాలను నిర్వహించి, తెలుగు భాష ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

-దమ్మపేట మందలపల్లి అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్ ల అభివృద్ధి కోసం వినతి పత్రం అందించారు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ రోజు హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గ అభివృద్ధి కోసం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దమ్మపేట మందలపల్లి బస్టాండ్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని అలాగే అశ్వారావుపేట పట్టణంలో మినీ బస్టాండ్ ను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాల్సిందిగా మంత్రి ని కోరారు.



# పర్యావరణ సౌందర్యంలో గణనాథుడి ప్రతిష్ఠ

(తెలంగాణ పత్రిక):

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని టైలర్ కాలనీలో త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశేష అలంకరణల మధ్య గణనాథుడిని ప్రతిష్ఠించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ స్వామివారిని గుహ ఆకృతిలో నెలకొల్పి, చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గత పదేళ్లుగా కాలనీలో గణనాథుని ప్రతిష్ఠిస్తున్నామని, ప్రతి ఏడాది ప్రత్యేక ఉద్దేశ్యంతో ప్రతిష్ఠ నిర్వహించడం ఆనందకారణమని తెలిపారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, గుహలో



చెట్ల మధ్య శివావతార రూపంలో గణనాథుడిని ప్రతిష్ఠించినట్లు వివరించారు. త్రిశూల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షులు సాయికుమార్, శశికుమార్, రఘునాథ్, సిద్ధార్థ తదితర కమిటీ సభ్యులు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.



# ఓటర్ల జాబితా పై సలహాలు సూచనలు ఇవ్వాలి

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

ఓటర్ల జాబితా పై సలహాలు సూచనలు ఇవ్వాలని జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్, తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శనివారం జన్నారం ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాపై అందరూ చర్చించారు. అలాగే ఎన్నికల నిర్వహణపై అఖిలపక్ష నాయకుల నుండి అధికారులు సూచనలు,



సలహాలు తీసుకున్నారు. గ్రామ పంచాయతీ బోర్డులో ప్రదర్శించిన ఓటర్ల జాబితాను అఖిలపక్ష నాయకులు సరిచూసుకోవాలని సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే గ్రామాలలో ఎన్నికల నిర్వహణపై కూడా అధికారులకు అఖిలపక్ష నాయకులు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మరో కుంభకోణానికి తెరలేపుతున్న సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

-మెదక్ ఎంపీ రఘునందన్ రావు

సంగారెడ్డి ఆగస్టు 30(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంగారెడ్డి లో మాట్లాడుతూ ఆలియాబాద్ భూములను టీజీఐ ఐ సి కి .అప్పగించే ఎందుకుకుజగ్గారెడ్డి కుంభకోణానికి తెరతీస్తున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గతంలో జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పేదలకు పట్టాలు ఇచ్చిన భూములను టి జి ఐ ఐ సి కి అప్పగిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని గతంలో అసెంబ్లీలో కూడా ప్రస్తావించినట్లు గుర్తు



చేశారు. జగ్గారెడ్డి ఆలియాబాద్, తొగుర్పల్లి భూములను పేదలకు ఇండ్ల పట్టాలుగా ఇస్తామని అసెంబ్లీలో కూడా చెప్పారని రఘునందన్ రావు తెలిపారు. భూములను పేదలకు అప్పగించాలని లేనిపక్షంలో వాటి వెనుక ఉన్న ప్రాస్థాన ఏమిటని తీయవలసి ఉంటుందని ఆయన వివరించారు. గతంలో కూడా ఆయన ప్లాట్లుగా చేస్తున్నామని ఆ భూములను పేద ప్రజలకు ఇళ్ల పట్టాలుగా ఇస్తామని చెప్పింది వాస్తవం కాదా, అసెంబ్లీలో అందరి ముందు లేవనెత్తినప్పుడు నేను భూములను పేద ప్రజలకు ఇళ్లపట్టాలుగా ఇస్తానని జగ్గారెడ్డి చెప్పలేదా అని ఆయన మండిపడ్డారు. భూములను పేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# యూరియా కష్టాలు రైతులను వెంటాడుతున్నాయి

-మొన్నటి వరకు వర్షాలతో ఇబ్బంది పడ్డ రైతులు
-నేడు యూరియా బస్తా కోసం వందలాది మంది రైతులు ఎగబడ్డారు.

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,30 (తెలంగాణ పత్రిక):

యూరియా కష్టాలు రైతులను వెంటాడుతున్నాయి, మొన్నటి వరకు వర్షాలతో ఇబ్బంది పడ్డ రైతులు నేడు యూరియా బస్తా కోసం వందలాది మంది రైతులు ఎగబడ్డారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రం వద్ద యూరియా కోసం వందలాది మంది రైతులు శనివారం బారులు



తీరారు. సొసైటీకి యూరియా లారీ వచ్చిందని తెలుసుకున్న రైతులు ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ లో నిలబడ్డారు. ఒక రైతుకు ఒక బస్తా యూరియా మాత్రమే సరఫరా చేయడంపై ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరత వల్ల తాము తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

-వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్

తుర్కయంజాల్ మునిసిపాలిటీ ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):-

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడలో వడ్డెర వృత్తిదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై మాట్లాడుతూ వడ్డెర



వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.వడ్డెర వృత్తిదారులకు కామారెడ్డిలో జరిగిన బీసీలకు డిక్లేరేషన్ అమలు చేయాలని అన్నారు.వడ్డెర వృత్తిదారులకు క్వారీలపై,గుట్టలపై పూర్తిహక్కులు కల్పించాలని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి వడ్డెర వృత్తిదారులకు ఫించన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులకు లోన్లు ఇవ్వాలని అన్నారు.వడ్డెర వృత్తిదారులకు కాంట్రాక్టర్ పనులలో ఎలాంటి ఇఎండి లేకుండా పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులకు ఆధునిక పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం సోషల్ మిడియా రాష్ట్ర కన్వీనర్ దేరంగుల రామకృష్ణ,రంగారెడ్డి జిల్లా నాయకులు నర్ర పాండు,వేముల మల్లేష్,దేరంగుల బాలకృష్ణ,గండికోట కృష్ణ,వరికుప్పల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు

హుస్నాబాద్ తెలంగాణ పత్రికా.30

ప్రజా దర్బార్ విలేఖరి లావుడ్య దేవెందర్ నాయక్ గారి తండ్రి క్రీ.శే. నిమ్మా నాయక్ గారు అనారోగ్యంతో బాధపడుతు పరామపదించగా ఈ రోజు ఉదయం హుస్నాబాద్ మండలంలోని పుల్ నాయక్ తండాలోని వారి నివాసానికి వెళ్లి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా క్రీ.శే.నిమ్మా నాయక్ గారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, బీజేవైయం హుస్నాబాద్ మండల అధ్యక్షుడు ఇటిక్యాల కుమారస్వామి, నాయకులు లావుడ్య వీరా నాయక్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**-దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం**

**నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక)**





నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును శనివారం జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు కు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు, బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు నిజాంసాగర్, గడ్డెన్నవాగు, కౌలాస్ నాల, లెండి ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి, మంజీర ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పోటెత్తుతోందని అన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు, 80.5 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1084.5 అడుగులు, 58.357 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుండి శనివారం మధ్యాహ్నం సమయానికి 4.90 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 39 ఫ్లడ్ గేట్లతో పాటు వరద కాలువ, కాకతీయ, సరస్వతీ, లక్ష్మి మెయిన్ కెనాల్స్ ద్వారా దిగువకు 6 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ వివరించారు. వరద ఉధృతి వల్ల రిజర్వాయర్ ఎగువ భాగంలోని కందకుర్తి, హున్సా, కొప్పర్గా, హంగర్గా తదితర గ్రామాలను వరద నీరు చుట్టుముట్టిన నేపథ్యంలో బ్యాక్ వాటర్ ను తగ్గించేందుకు ఎస్సారెస్పీ ద్వారా పెద్ద ఎత్తున 6 లక్షల క్యూసెక్కుల పైచిలుకు నీటిని దిగువ గోదావరి లోకి విడుదల చేయడం జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు వరద తీవ్రతను సమీక్షిస్తున్నామని అన్నారు. ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ, ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లోకు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచందా, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతోందని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న మార్గాలలో ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ ప్రజ్ఞాన్ మాల్వియా, ఎస్సారెస్పీ, ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, రామారావు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# కోటగిరిలో వర్షాలకు నేల కూలిన ఇళ్లకు సహాయం అందజేసిన బిఆర్ఎస్ నేతలు

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 30.**



కోటగిరి మండల కేంద్రంలో గత వారం రోజులపాటు కురిసిన భారీ వర్షాలతో నేల కూలిన ఇళ్లను శనివారం టిఆర్ఎస్ నేతలు పరిశీలించారు. గంగపుత్ర కాలనీలో నేల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ఇల్లు నేలకూలి అద్దె ఇంట్లో ఉంటున్న పల్లికొండ సాయిలు అనిత దంపతులకు నగదును అందజేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందేలాచూస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులకు పంచాయతీ అధికారులకు ఇల్లు నేల కూలిన విషయాన్ని సమాచారమిచ్చి లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. అనంతరం గాండ్ల సాయిలు అనే వ్యక్తి ఇల్లు బ్రాహ్మణ గల్లిలో కూలిపోవడంతో ఇంటిని పరిశీలించారు ఇల్లు పూర్తిగా దెబ్బతినడంతో రేకులు వేసుకునేందుకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తుందని ఆ పార్టీ నేతలు తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ్డ వారి పక్షాన పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని నేతలు తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షంలో నిలవడం బి.ఆర్.ఎస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నేలకూరిన ఇళ్లను సర్వే చేసి బాధిత కుటుంబాలకు పరిహార అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అధికారులు నేల కూలిన ఇళ్లను పరిశీలించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వల్లేపల్లి శ్రీనివాస్ మోరే కిషన్ తెల్ల రవికుమార్ సహకార సొసైటీ ఉపాధ్యక్షులు బొట్టే గజేందర్ సమీర్ శంకర్ గౌడ్ బాబు పటేల్ కప్ప సంతోష్ నజీర్ మహేష్ రెడ్డి తేల చిన్న అరవింద్ గౌతమ్ మామిడి నవీన్ యోగేష్ రుద్రంగి సందీప్ బోయ సంఘ అధ్యక్షులు సాయిలు పోశెట్టి కుమ్మరి నాని కుమ్మరి పోశెట్టి కుమ్మరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలను దర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**-యువత చేసే భక్తిశ్రద్ధ అభినందనీయం ఎమ్మెల్యే సత్యం**

**కొడిమ్యాల, ఆగస్ట్ 30: తెలంగాణ పత్రిక.**



కొడిమ్యాల పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేశ విగ్రహ మండపాలను చొప్పదండి శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం సందర్శించారు. వినాయక మండపాల నిర్వాహకులు యువకులు చొప్పదండి ఎమ్మెల్యే సత్యంను.శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"కొడిమ్యాల మండలంలో భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించడంలో యువత ప్రముఖ పాత్ర పోషిస్తోంది. భక్తి, సమర్పణా భావంతో నిర్వహించే ఈ ఉత్సవాలు ప్రజల్లో ఏకత్వాన్ని పెంపొందిస్తాయి.లంబోదరుడి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, కొండగట్టు ఉత్సవ కమిటీ సభ్యుడు కోడూరి రాజేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జామల్పూరి రాజేశ్వరి రాజేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ రెడ్డి అలాగే నాయకులు చంద్రమోహన్ రెడ్డి, ప్రసాద్, గోల్కొండ రాజు, గుడి రమణ, సాయి, రంజిత్, నిఖిల్, శ్రీనివాస్, నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వినాయకునికి నమస్కరించారు.

# అశోక్‌నగర్‌లో 40 ఏళ్ల గణేశ నవరాత్రి వేడుకలు

**పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 30 తెలంగాణ పత్రిక**





రామచంద్రపురం యార్డులోని అశోక్‌నగర్ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు 40వ సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న గణేశ్ ఉత్సవ కమిటీ, ప్రతీ రోజు స్వామివారిని భిన్న రూపాల్లో అలంకరిస్తోంది. నవరాత్రి మూడో రోజు సందర్భంగా విఘ్నేశ్వరుడిని శ్రీమహావిష్ణువారి దశావతారాలలో ఒకటైన వరాహావతారం రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ– "40 ఏళ్లుగా నిరంతరంగా జరుగుతున్న ఈ వేడుకల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూ దేవుని కృపకు పాత్రులవుతున్నారు. నవరాత్రి అంతా ప్రతి రోజు గణనాథుడిని ఒకో అవతారంలో అలంకరిస్తామని" తెలిపారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 30**



శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్పీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదన్నారు.విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం,సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఎస్పీ ఆకాంక్షి%శీ%చారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ రవీందర్,హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ మొయినుద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణు, పోలీసులు కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# "గణనాథుడి" కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి : కోలన్ నరసింహ రెడ్డి



**సంగారెడ్డి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

మల్గి గ్రాము లోని లి హనుమాన్ మందిరంలి లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణనాథుని దర్శించుకున్న కోలన్ నరసింహ రెడ్డి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు ...విఘ్నాలను తొలగించే దైవం ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై సంతోషంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో కోలన్ నరసింహ రెడ్డి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధారెడ్డి బీఎస్పీ బీదర్ జిల్లా అధ్యక్షుడు యోహాన్ డిసౌజా మాజీ ఎంపీటీసీ జగన్నాథ్ గ్రామ పెద్దలు అర్జున్ బీరప్ప హనుమాన్ మందిర్ గణేష్ యూత్ సభ్యులు గణేష్ యోగేష్ జగన్నాథ్ సిద్దు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన తల్లాడ తహశీల్దార్



**తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 30**

తల్లాడ మండలంలోని కేశవాపురం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను తల్లాడ తహసిల్దార్ సురేష్ కుమార్ పరిశీలించారు. గత ప్రభుత్వంలో గ్రామంలో 20 ఇళ్ళను నిర్మించారు. వాటిలో 18 ఇండ్లను లబ్ధిదారులకు అందించారు. మరో రెండు ఇళ్ళను గ్రామంలో ఎవరికి కేటాయించలేదు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు తహాసిల్దార్ ఆ గ్రామాన్ని సందర్శించి గ్రామ నాయకులతో, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మిగిలి ఉన్న రెండు డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వాటిలో అర్హులను గుర్తించి ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నర్మద ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ గ్రామ పెద్దలు వనిగల్ల అశోక్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు..

# పెరిగిన మొక్కలు పట్టించుకోని విద్యుత్ అధికారులు

**భిక్నూర్, ఆగస్ట్ 30 ( తెలంగాణ పత్రిక )**



భిక్కనూరు పట్టణ కేంద్రంలోని జండా గల్లీలో ట్రాన్స్ఫార్మర్ చుట్టూరా పిచ్చి మొక్కలు పెరిగాయి పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ అల్లుకుపోయాయి. ఏదైనా ప్రమాదం జరగకముందే పిచ్చి మొక్కలన్నీ కూడా తీసివేయాలి అని ప్రజలు కోరుకుంటున్నారు. ఇట్టి విషయాన్ని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కానీ పెడచెవిన పెడుతూ ఆలస్యం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో ఇంకా ఎక్కువగా పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు తొందరగా స్పందించాల్సిన అవసరం ఉంది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం మున్సిపల్ కమిషనర్



సంగారెడ్డి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని రాజంపేటలో శనివారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి పూలు . పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సంగారెడ్డిలోని ప్రజలందరూ సహకరించాలని ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి 2 మొక్కలను నాటుకొని ప్రతివారు ఇంటింటికి తిరిగి అందజేస్తామని అలాంటప్పుడు ప్రతి గల్లీలోనూ ప్రతి ఇంటిలోనూ రెండు మొక్కలు నాటి మున్సిపల్ వారికి సహకరించాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం కాకుండా ఈసారి పూల మొక్కలకు లేదా పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుంది కాబట్టి అందరూ వారి వారి ఇళ్లల్లో రెండు మొక్కలు నాటుకొని పర్యావరణ కాలుష్యానికి పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు శుభపరిణామం: శ్యామ్‌రావు

పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 30 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం: తెలంగాణ కేబినెట్ తీసుకున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎం.జె.ఎం.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పర్స శ్యామ్‌రావు తెలిపారు. రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలు కీలకమని, ప్రజలకు నేరుగా సేవలు అందించే ఈ ఎన్నికలు సమయానికి జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజలతో కలిసిమెలిసి పనిచేయడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## వీణవంక లో రైతులకు యూరియాతో నల్ల ఫొటోస్ లింక్

-యూరియా కోసం రైతుల ఇబ్బందులు ఎన్నాళ్లు..



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 30( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల కేంద్రానికి చెందిన, ఇరువురి ఫెర్టిలైజర్ షాప్ యజమానులకు, ఆగస్టు 28 గురువారం 200 యూరియా బస్తాలు రాగా, ఒకే ఫెర్టిలైజర్ షాప్ యజమాని దుకాణంలో యూరియా బస్తాలను దిగుమతి చేయడం జరిగింది.రెండు రోజులుగా రైతులు వేచి చూసి పొగ, రైతుల రాకను గమనించి, చివరకు చేసేదేమీ లేక, శనివారం ఉదయం ఇద్దరు ఫెర్టిలైజర్ యజమానులు సంయుక్తంగా నచ్చిన రైతుల వ్యక్తుల లిస్టు తయారు చేసుకుని,డౌట్ రాకుండా అక్కడికి వచ్చిన కొంత మంది రైతులకు టోకెన్లు రాసి, రెండు యూరియా బస్తాలకు, ఒక్క నల్ల ఫోటోస్ తీసుకోవాలని లింక్ పెట్టి 200 బస్తాలు పంపిణీ చేయడం జరిగింది.రైతులు తప్పనిసరి పరిస్థితులలో యూరియా కోసం నల్ల పొటాషియం కొనుగోలు చేయడం జరిగిందని, ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా యూరియా పై ప్రభుత్వం స్పందించి, పెద్ద ఎత్తున విడుదల చేసి, ఫెర్టిలైజర్ షాపులలో ఇలాంటి లింకులు లేకుండా అమ్మేలా చూడాలని కోరుతున్నారు.

## డీ ఎల్ ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

-లాభాల వాటాలో 5000 ఇచ్చిన ఇప్పించిన ఘనత ఐ ఎన్ టీ యూ సీ దే

-ఐ ఎన్ టి యు సి,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎండి రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి :

డిఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని కే జి ఎం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. శనివారం జీకే ఓసి లో డిఎల్ఆర్ ఉద్యోగులను రజాక్ కలిశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సింగరేణి లాభాల వాటాలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఐదువేల రూపాయల ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ దే అని గుర్తు చేశారు. ఇంకా మెరుగైన వాటా ఇప్పించేందుకు కృషి చేస్తానని, ఐ ఎన్ టి యు సి యూనియన్ కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, భీముడు,పోశం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య ఓస్లీ వసంత్ రవీందర్ లక్ష్మణ్ రాజు దుర్గా సింగ్, పిట్ట శీను, ఎం శీను, కుమారి,పెద్దక్క,లక్ష్మీ,అమృల్లా తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న రెక్కల కష్టం చేసి పంట సాగు చేస్తే, యూరియా దొరకకపాయే.. రైతన్నల యూరియా గోస..

అక్కన్నపేట్ మండల్ తెలంగాణ పత్రిక.30

గత నెల రోజులుగా రెక్కలు ముక్కలు చేసుకుని పంట సాగు చేసిన రైతన్న ఆవేదన యూరియా కోసం కిసాన్ సెంటర్, పర్టిలైజర్ దుకాణాల దగ్గర చెప్పులు వరుసులో పెట్టుకుని యూరియా కోసం పరిగాపులు చూస్తున్న పరిస్థితి అక్కన్నపేట మండలంలో నెలకొంది. సాక్షాత్తు పొన్నం ప్రభాకర్ గారి నియోజకవర్గంలో రైతన్నలకు యూరియా గోస తప్పడం లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరాచారి మాట్లాడుతూ సకాలంలో రైతులకు యూరియా అందించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలపై మొసలి కన్నీరు కారుస్తూ, యూరియా కోరత ఉందని రైతన్నల లోపల ఆయోమాయాన్ని సృష్టించి, యూరియాను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు కొందరు దళారులను విమర్శించారు. హుస్నాబాద్ పట్టణంలోని యూరియా





కోసం వెళ్తే రైతన్నలను అక్కడున్న పర్టిలైజర్ యాజమాన్యం చిన్నచూపు చూస్తూ, యూరియా లేదు మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని, దాబాయించడం బాధాకరమని అన్నారు. అక్కన్నపేట మండలంలో ఎన్ని ఎకరాలు ఉన్న కేవలం 2 బస్తాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి ఎకరాకు 3 యూరియా బస్తాలు ఇవ్వాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా అందించే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు లావుయ్య రైనా నాయక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

-బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పరిశీలించారు బాధిత రైతులతో మాట్లాడి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు మండలంలోని నర్మాల లోని అప్పర్ మానేరు డ్యామ్ పొంగి పరవళ్ళు తొక్కడంతో అందులో రైతులు చిక్కుకొని పోవడం వల్ల వారిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కేంద్ర రక్షణ శాఖ మంత్రి ద్వారా సమన్వయం చేసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి స్థానిక పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆర్మీ హెలికాప్టర్లను తెప్పించి వరదలో చిక్కుకున్న అయిదుగురు బాధితులను కాపాడారు వరదల్లో కొట్టుకుపోయిన నాగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు అదే విధంగా మానేరు వాగు





యొక్క ప్రవాహానికి పరివాహ ప్రాంతంలో ఉన్న రైతుల యొక్క పంట పొలాలను చూసినట్లయితే కనీసం సేద్యం చేసుకునే విధంగా లేకుండా పోయింది రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట ఎంత నష్టపోయిందో అంచనాలు వేసి అంచనా ప్రకారం వాళ్ళకి నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలి అని జిల్లా భారతీయ జనతా పార్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండాలనీ నష్టపోయిన రైతులకు భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ నాయకులు గంట అశోక్, రాజేందర్ రెడ్డి, లక్ష్మీపురం రాజుగౌడ్, సుధాకర్ మోహన్ నాగరాజు రాజిరెడ్డి నాగరాజు గౌడ్ రవీందర్ డాక్టర్ సత్యనారాయణ రవీందర్ కిషన్ రావు శ్రీనివాస్ చంద్రం యాదవ్ పూల్య నాయక్ భాస్కర్ నాయక్ బాలరాజు నారా గౌడ్ ఎల్లం అనిల్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# "అన్నదాతల్ని అవమానించిన కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదు- బీఆర్ఎస్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 30:

రైతులకు సమయానికి ఎరువులు ఇవ్వలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఎండగట్టారు. యూరియా కొరతపై సచివాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు భారీ బలగాలను మోహరించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయం పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ "పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి రాలేదన్నారు. రైతులకు ఎరువులు సమయానికి అందించడంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చూపిన శ్రద్ధ నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే 'ఆనాటి' అవమానకర దృశ్యాలను





రైతులకు మిగిల్చిందన్నారు. పాస్‌బుక్కులు, ఆధార్ కార్డులు, చెప్పులు క్యూలలో పెట్టే రోజులు తిరిగి వచ్చాయని" తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పండుగ రోజున కూడా వర్షంలో తడుస్తూ యూరియా బస్తాల కోసం రైతులను రోడ్లమీద నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. "రైతుల సమస్యల పట్ల అసలు చిత్తశుద్ధి లేకుండా కేవలం రాజకీయ హంగామా మాత్రమే చేస్తున్న కాంగ్రెస్ పాలన వెంటనే పతనం కావాలి" అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నినదించారు. ప్రజలకు భరోసా ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులను ఇంత అవస్థలు పడేలా చేసి తలదాచుకునే పరిస్థితి తీసుకువచ్చిందని బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# సెల్ ఫోన్ తోనే విద్యుత్ మోటార్ ఆన్, ఆఫ్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 30:

మారుమూల గ్రామంలో జన్మించి దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల కోసం ఒక కొత్త ఒరవడిని సృష్టించి ఔరా అనిపించుకున్నాడు బీటెక్ చదివిన గిరిజన యువకుడు బానోతు నాగరాజు. ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ బానోతు వెంకటేశ్వర్లు, సరోజిని దంపతుల కుమారుడు బానోత్ నాగరాజు. అయితే.. రైతుల కోసం విద్యుత్ మోటార్ దగ్గర ప్రతిరోజు వెళ్లి తమ పొలాలకు నీళ్లు అందించే కార్యక్రమంలో స్టార్టర్ ఆన్ చేసి ఇంటికి రావడం కరెంటు పోయిన తర్వాత మళ్లీ వస్తే మళ్లీ చేను దగ్గరికి వెళ్లి విద్యుత్ కనెక్షన్ ఆన్ చేసి రావడం రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



వర్షాకాలం, రాత్రి సమయాల్లో కరెంటు కోతలు ఉన్న సమయంలో పొలాలకు నీళ్లు పెట్టే సమయంలో రైతులు పడే ఇబ్బందులు అంతా ఎంత కాదు. స్వతహాగా రైతు కుటుంబానికి చెందిన బానోతు నాగరాజు రైతులు పడే ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఎట్టకేలకైనా దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలని ఆలోచన వచ్చి సెల్ ఫోన్లు ఒక యాప్ తయారు చేశాడు. ఆ యాప్ ద్వారా ప్రపంచంలో ఎక్కడ నుంచి అయినా రైతు తమ పొలంలో ఉన్న విద్యుత్ కనెక్షన్ ఆన్ చేయడం ఆఫ్ చేయడం సెల్ ఫోన్ ద్వారానే జరిపించవచ్చు. గతంల కాకుండా సిమ్ కి రీఛార్జ్ చేసే పని లేకుండా ఈ విధానం పనిచేస్తుంది అంటున్నాడు యువకుడు నాగరాజు. విద్యుత్ కనెక్షన్ నియంత్రించేందుకు ఎక్కడి నుంచి అయినా చేయవచ్చని, తక్కువ ఖర్చుతో ప్రత్యేకంగా రైతుల కోసం లోరా వల్ల గ్రామంలో దూరం సమస్య కాదని, ఎం.క్యూ.టి.టి విధానం వల్ల ఎక్కడ ఉన్నా నియంత్రించవచ్చని భవిష్యత్తులో ఇంకా కొత్త ఫీచర్లు గేట్ వ్యాల్వ్ నియంత్రణ లాంటివి కూడా జోడిస్తానని యువకుడు నాగరాజు తెలిపారు.

# రాజన్న ఆలయ నూతన ఈవో గా రమాదేవి బాధ్యతలు చేపట్టారు

వేములవాడ, ఆగస్టు,30, తెలంగాణ పత్రిక.

వేములవాడ రాజన్న ఆలయ ఈవోగా రమాదేవి బాధ్యతలు చేపట్టారు. ఈవో రమాదేవి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వస్తి వచనాలతో వారిని స్వాగతించారు.కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.ఆలయ సహాయ నిర్వాహక అధికారి శ్రీ జి. శ్రావణ్ కుమార్ స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని ఈవో రమాదేవి కి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీ జి. శ్రీనివాస్ శర్మ, శ్రీ వెల్ది సంతోష్, శ్రీ వి వెంకట ప్రసాద్, శ్రీ ఎం రాజేందర్ (సీనియర్ అసిస్టెంట్), శ్రీ ఓ భాస్కర్, శ్రీ బొడుసు మహేష్ మరియు ఆలయ వేద పండితులు పాల్గొన్నారు.





PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వేములవాడ ప్రజలకు గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

**-గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపిన బిఆర్ఎస్ పట్టణ శాఖ**

వేములవాడ,ఆగస్టు,30, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ ప్రజలకు మూలవాగు గంగమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో మూల వాగు జలకళ సంతరించుకున్న సందర్భంలో ఈ సంవత్సరం కూడా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించామని వారు తెలిపారు. ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పూలు, పండ్లు, చీర సారెగా అందజేసి పసుపు కుంకుమ నీళ్లలో కలిపి



అమ్మవారిని ఆశీర్వదించమని కోరుకున్నారు.ఈ సందర్భంగా జీవకోటికి ప్రాణాధారం నీరే కాబట్టి ఆటూ రైతాంగానికి పంటలు సంవృద్ధిగా పండాలనీ,ప్రజలంతా సంతోషంగా వీరజిల్లాలని నాయకులు అన్నారు.బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సిరిగిరి చందు,నరాల శేఖర్,జోగిని శంకర్,ముద్రకోళ వెంకన్న,కందుల క్రాంతికుమార్,కోండ కనకయ్య,నాయకులు నరాల దేవేందర్,ప్రసాద్ రావు,మంతె సందీప్,వాసాల శ్రీనివాస్,ఉమర్,మ్యాకల శ్రీనివాస్,రాకేష్,పందుల శ్రీనివాస్,గోపు మధు,గుడిసె దేవరాజు,కృపాల్,హరిష్ గౌడ్,సాయి,బోల్లం దేవరాజ్,ఎండి వకిల్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా చేసి ప్రభుత్వం రైతులను అదుకోవాలి

**-మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప**

యాచారం ఆగష్టు 30(తెలంగాణ పత్రిక ):-

ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి ఆదుకోవాలని మేడిపల్లి సహకారసంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు.శనివారం యాచారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు రోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరిగుతున్నారని అన్నారు.వచ్చిన యూరియా గంటలోపె అయి పోతుందన్ని యూరియా కోసం వచ్చిన రైతులు గత్యతరం లేక వేనుదిరిగి పోతున్నారని పేర్కొన్నారు.రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు.రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పత్తి,వరి తదితర



పంటలను వేశారు.సిజన్లో యూరియా వేయక పోతే రైతు నష్టపోయే అవకాశం ఉందని అర్థం చేసుకోని ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు.కోరత లేకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల సహాయంతో యూరియాను పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంలో విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో యూరియా సరఫరా చేయడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు.

# శ్రీనివాసుల సమాజ సేవ: సేవలో ఎంతో ప్రతిష్ట

కొడిమ్యాల ఆగష్టు 30 తెలంగాణ పత్రిక..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని శ్రీనివాసుల ఆధ్వర్యంలో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి.వాట్సాప్ గ్రూప్స్ ద్వారా శ్రీనివాసులను ఏకీకరించిన పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి,ఇప్పటి వరకు 6580 మంది శ్రీనివాసులను తమ గ్రూపులలో చేర్చారు.ఈ ప్రయత్నం వారి బృహత్తర సేవలు చేయడానికి ఒక మైలురాయిగా నిలుస్తోంది.ప్రధానంగా,తలసేమియా బాధిత పిల్లలకు రక్తదానం చేయడం శ్రీనివాసుల ప్రధాన లక్ష్యంగా ఉంది.రక్తదాతల గ్రూపు ఏర్పాటుచేసి, 700 మందికి పైగా శ్రీనివాస మిత్రులు రక్తదానం చేశారు.ఇది తలసేమియా బాధితులకు ఎంతో ఉపయోగకరంగా మారింది.అంతేకాక,"తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ"అనే ట్రస్ట్ ద్వారా కూడా శ్రీనివాసులు ఒక గొప్ప సేవ చేయాలని ఆశిస్తున్నారు.ఈ ట్రస్ట్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు పుస్తకాలు,పెన్నులు,స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేసి



రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది.ప్రస్తుతం ఈ శ్రీనివాసుల గ్రూపు, 26 అక్టోబర్ 2025 న, ఒక ప్రపంచ రికార్డును అందుకోనుంది.ఇదే సమయానికి, వారు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి మానవతా సేవలో మరింత ముందుకు వెళ్ళాలని ఆకాంక్షిస్తున్నారు.ప్రారంభించిన కార్యక్రమాలు..రక్తదానం..పుస్తకాలు. పెన్నులు,స్కూల్ బ్యాగ్ పంపిణీ.ఇతర సామాజిక కార్యక్రమాలు.భవిష్యత్తులో లక్ష్యం వివిధ సామాజిక సేవల ద్వారా సమాజానికి మరింత





ఉపయోగపడటం, ముఖ్యంగా తలసేమియా బాధితులకు,బాలల విద్యకు,వృద్ధులకు సహాయం చేయడం.సామాజిక సేవలో శ్రీనివాసుల ప్రాముఖ్యత ఇటీవల జరిగిన సేవా కార్యక్రమాల ద్వారా శ్రీనివాసులు సమాజంలో ఒక ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారు.ఈ సేవలు మరింత పెరిగి,మరిన్ని జనసమూహాలను చేరుకునేలా మారాలని వారు ఆశిస్తున్నారు.ఈ సంఘటనను మనం చురుకుగా ప్రశంసిస్తూ,ఇతరులలో కూడా ఈ రకమైన సేవా మనోభావాలను ప్రోత్సహిద్దాం.

# పంట కాలం ముగిసిన తర్వాత యూరియా ఇస్తారా! రైతులు

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.30

మండలంలో తెల్లారితే చాలు రైతులు వ్యవసాయ పొలం దగ్గరికి వెళ్లకుండా ఎరువుల దుకాణాల ముందు, రైతు మిత్ర, వ్యవసాయ సహకార సంఘం దుకాణాల ముందు తిండి తినక బారులు తీరి నిలిచి ఉండే పరిస్థితి కనబడుతుంది. ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో యూరియా దొరకక రైతులు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ఈ నియోజకవర్గంలో నుండి కేంద్ర మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు ప్రాతినిధ్యం వహించినప్పటికీ సాగుచేసిన పంటలకు ఇప్పటికీ 50 శాతం కూడా ఎరువుల అందిన పరిస్థితి లేదు. వ్యవసాయ శాఖ తప్పిదం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తప్పిదాలు దేశంలో ఉన్న రైతులకు గుదిబండగా మారాయని, సబ్సిడీలు ఎత్తివేష్టానికి కేంద్ర ప్రభుత్వం దొంగనాటకాలు ఆడుతుందని పార్టీ నియోజకవర్గ



ఇన్చార్జ్ B S P పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. టిఆర్ఎస్ అధికార ప్రతినిధి మల్లికార్జున్రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల లబ్ధి కొరకే బిజెపి ప్రభుత్వం నానో యూరియా రైతుల అంట పెడుతుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేసిందని రాబోయే ఎన్నికలలో రైతులు తైన గుణిపాట ము చెప్పాలని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా రైతులు యూరియా పట్ల విఫలమైన



కేంద్ర మంత్రి బండి సంజయ్ గారిని, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని రాజీనామా చేయాలని మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఐలెని మల్లికార్జున్ రెడ్డి, బీఎస్పీ పార్టీ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, ఎలగందుల శంకర్, టిఆర్ఎస్ నాయకులు మేకల వికాస్, రైతులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిటిఎఫ్ డిమాండ్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,30)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్, పూర్వ జిల్లా అధ్యక్షులు ఏ. రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.తిరుపతి, లు మాట్లాడుతూ ఉపాధ్యాయ,ఉద్యోగుల పిఆర్సి, అలాగే పెండింగ్ డీఏలు,వంటి బకాయిల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని, పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం డిటిఎఫ్ బోయినిపల్లి



మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం: అధ్యక్షులు: ఏ.ప్రతాపరెడ్డి,ఉపాధ్యక్షులు:1. కె. నరేందర్ రావు,2. ఎన్. శోభారాణి,3. డి. రఘు చారి,ప్రధాన కార్యదర్శి: కే. తిరుపతి,కార్యదర్శులు:1. జి. రాజశేఖర్,2. బి. సుమలత,3. ఎస్. సంపత్ కుమార్,ఆడిట్ కమిటీ కన్వీనర్: జి. నరసయ్య,ఆడిట్ కమిటీ సభ్యులు:1. ఎ. మల్లయ్య,2. పి. శ్రీనివాస్,జిల్లా కౌన్సిలర్లు:1. జి. జీవన్ రెడ్డి,2. కే.రవీందర్ రెడ్డి



3. బి. శ్రీనివాస్, 4. ఆర్. శ్రీనివాస్ రెడ్డి, 5. ఎం. పర్ష రాములు,ఎన్నికల అధికారి: ఏ. రాజేశ్వరరావు,రాష్ట్ర కౌన్సిలర్, డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా పూర్వ అధ్యక్షులు,లిఎన్నికల పరిశీలకులు:లివంగ తిరుపతి,డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి, లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

**-వేంపల్లి సందీప్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం కు చెందిన వేంపల్లి సందీప్ ఈ మధ్య అనారోగ్యం తో స్వర్గస్తులైనారు. నేడు వారి దశధినకర్మ కార్యక్రమంలో భాగంగా, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపి మనోధైర్యంను కల్పించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క సూచనల



మేరకు, వారి కుటుంబానికి పద్దెనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందచేశారు. సంక్షేమ పథకాల్లో భాగంగా కుటుంబానికి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పొలాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 30.

పోతంగల్ మండలంలోని కోడిచెర్ల గ్రామంలో మంజీరా నది పరివాహక ప్రాంత శివారులో ఉన్న పంట పొలాలను భారీ వర్షాలు గత నాలుగు రోజుల నుండి కురవడంతో మంజీరా నది పరివాహక ప్రాంతంలో పంట పొలాలు చాలా నష్టపోవడం జరిగిందని స్థానిక నాయకులు తెలపడంతో పంట పొలాలను మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ రైతులతో మాట్లాడుతూ.... నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతుల వివరాల నివేదిక తయారు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట క్షేత్రస్థాయి విస్తరణ అధికారులు సుప్రియ శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బజరంగ్ దత్తు ధనరాజ్ కాలిక్ రవి నాగేష్ సంజు పటేల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దాసరి దుర్గాప్రసాద్ దశదిన కర్మ లో పాల్గొన్న

**-సిపిఐ మహిళా సమైక్య అధ్యక్షురాలు. కరిసే రత్నకుమారి**



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. కొత్తగూడెం ఏ ఐ టి యు సి. పండ్ల వర్తక సంఘం అధ్యక్షులు. దాసరి దుర్గాప్రసాద్ దశదినకర్మలో పాల్గొని మాట్లాడుతూ. పండ్ల వర్తక సంఘం అధ్యక్షులుగా. వ్యాపారస్తులకు అండగా నిలిచి. ఏ ఐ టీ యూసీలో ఎన్నో. ఉద్యమాలకు శ్రీకారం చుట్టి పేదల పక్షాన పోరాటం చేసి. సమ సమాజ స్థాపనకై నిలిచిన వ్యక్తి పార్టీ కి కట్టుబడి ఉన్న వ్యక్తి. ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. అలాంటి వ్యక్తికి ఈరోజు దశదినకర్మలో పాల్గొని. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. కరిసే గాబ్రియేల్. బానోద్ ధర్మ. మామిడాల ధనలక్ష్మి. మంద నిర్మల. షమీమ్, కేసర్, భాను శాంతి, మధు, మానస, తదితరులు పాల్గొని నివాళులర్పించినారు.

# శిల్పారామం తరహాలో వినాయక మండపం

సదాశివపేట, ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక)

శిల్పారామం తరహాలో వినూత్నంగా వినాయక మండపాన్ని ఏర్పాటుచేసి నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నారు. సదాశిపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో వీరభద్ర యూత్ ఆధ్వర్యంలో శిల్పారామం తరహాలో మండపాన్ని ఏర్పాటు చేసి మట్టి



వినాయక ప్రతిమను ప్రతిష్టించారు. కాలుష్య నియంత్రణ కోసం మట్టి వినాయకుడిని నెలకొల్పడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వినూత్నంగా ఏర్పాటుచేసిన మండపాన్ని చూసి భక్తులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. వినాయక మండపాన్ని ఏర్పాటుచేసిన వీరభద్ర యూత్ సభ్యులను కాలనీ పెద్దలు అభినందించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



# గుండెపోటుతో ప్రముఖ డాక్టర్ మృతి

**-సంతాపం తెలిపిన కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్ రాములు నాయక్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. రెండు రోజులుగా జ్వరం రావడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన రాములు నాయక్ 18 నెలల నుండి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. తోటి వైద్యుని ఆకస్మిక మృతి పట్ల ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ శివరాం, వైద్య సిబ్బంది విచారం వ్యక్తం చేశారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి

**-డిపిఓ శ్రీరాములు**



తెలంగాణ పత్రిక చారకొండ:-

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చారకొండ మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిపిఓ శ్రీరాములు అన్నారు. శనివారం మండలంలోని కమల్ పూర్ తాండ, బైరాన్ తండ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ నారాయణతో కలిసి పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కు గ్రామాల్లో ఓటర్ జాబితాను క్షుణంగా పరిశీలించాలని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇలాంటి ఇబ్బందులు పలుత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో కూలిపోయిన ఇళ్లను గుర్తించాలని అన్నారు. శిథిలావస్థకు చేరి ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారిని కాల్ చేయించి వారికి ప్రత్యమ్యాయం చూపించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ పనులు చేపట్టాలని ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలలో సామాజిక సమానత్వం వెల్లి మిరియాలి

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రమేష్**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన. గణేష్ విగ్రహానికి. పూజలు నిర్వహించి. మాట్లాడుతూ. ఈ సంవత్సరం ఆ గణనాథుడు దయవల్ల ఈ నియోజకవర్గ ప్రజలు. సుభిక్షంగా ఉండాలని. ఆ దేవాది దేవున్ని కోరుకున్న. కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు. కొప్పుల రమేష్ అన్నారు. ఆ దేవాది దేవున్ని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్. భద్రాద్రి జిల్లా అధ్యక్షులు. కురుమళ్ళ శంకర్. బీసీ సంఘం నాయకులు. పుచ్చకాయల సాంబశివరావు. తెలంగాణ పత్రిక ఆర్ సి రిపోర్టర్. కొప్పుల రమేష్. ఆలయ నిర్వాహకులు. సీతారాములు. తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద అన్నదానం ప్రారంభించిన: జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్30తెలంగాణ పత్రిక :

న్యూ బోయినపల్లి చిన్నతోకట్ట హనుమాన్ నగర్ కాలనీ లోని పార్వతీ తనయ గణేష్ మండపంలో ఈ రోజు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై విగ్నేశ్వరునికి పూజలు చేసి అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల పూజలు, నిమజ్జనం ఊరేగింపు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లోకాలనీ అధ్యక్షుడు గణేష్, సాయి,తనుష్,సంతోష్, నిశాంత్,మురళి, ప్రణీత్,అరుణ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభుగుప్తా,కాలనివాసులు పాల్గొన్నారు..

# జిల్లా వైద్య ఆరోగ్య అధికారి 108..102 వాహనాలపై పై సమీక్ష

**-జిల్లాలో అంబులెన్సు ల సేవలపై సంతృప్తి వ్యక్తం!**

**-గిరిజన ప్రాంతాల్లో సేవలు అమోఘం!**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఆగష్టు 30 :-



ఆదిలాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జిల్లాలో పనిచేస్తున్న అత్యవసర వైద్య సేవల 108,102 ప్రాజెక్ట్ అంబులెన్సు వాహనాలను శనివారం ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్,జిల్లా కోఆర్డినేటర్ రాజ శేఖర్ సమక్షంలో పరిశీలించారు.ఈ సందర్భంగా వాహనాల పనితీరును సమీక్షించి, రోగులకు అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిఎంహెచ్ఓ ప్రత్యేకంగా వాహనాల హాట్‌స్పాట్ లొకేషన్ను,వాహనాల స్పందన సమయం,ఆసుపత్రికి చేరేవరకు ఇచ్చే ప్రాథమిక వైద్య సేవలు వంటి అంశాలను సమీక్షించారు.అంతేకాకుండా వాహనాల్లో ఉన్న మెడికల్ ఎక్విప్‌మెంట్,ఆక్సిజన్ సిలిండర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు,లైఫ్ సపోర్ట్ సిస్టమ్ తదితర పరికరాల పనితీరును పరిశీలించారు. సమీక్ష అనంతరం డిఎంహెచ్ఓ మాట్లాడుతూ! గిరిజన ప్రాంతాల్లో సేవలు అమోఘం సేవలు వెలకట్టలేనివి అత్యవసర సమయంలో రోగికి వేగంగా చేరుకొని వైద్య సహాయం అందించడం ద్వారా ఈ వాహనాలు అనేక ప్రాణాలను రక్షిస్తున్నాయని తెలిపారు.అలాగే సిబ్బంది డ్రైవర్లు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు చూపిస్తున్న అప్రమత్తత ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా వర్షాకాలంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను ముందే అంచనా వేసి,అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నందుకు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సమ్రాట్,జిల్లా మేనేజర్ రాజశేఖర్ ర్ల సహకారం,కృషిని డీఎంహెచ్ఓ ప్రశంసించారు.కఠిన పరిస్థితుల్లో కూడా సమన్వయంతో పనిచేసి అత్యవసర సేవలను అంతరాయం లేకుండా అందించడంలో వారి పాత్ర విశేషమని గుర్తించారు. ప్రజలు అత్యవసర సమయంలో ఈ సేవలను మరింత విశ్వసనీయంగా వినియోగించుకోవాలని,ప్రతి ఒక్కరూ 108,102 వాహనాల హెల్ప్‌లైన్ నంబర్లను తెలుసుకొని ఉపయోగించుకోవాలని సూచించారు.

# జాతీయ స్థాయి కథల పోటీలో రాజగోపాలపేట విద్యార్థుల ప్రతిభ

**-బహుమతుల గెలుచుకున్న ఇద్దరు విద్యార్థులు**

నంగునూరు, ఆగస్టు 30(తెలంగాణ పత్రిక):






సిద్ధిపేట జిల్లా రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన కథలు జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీలో బహుమతులకు ఎంపికయ్యాయి. ఖమ్మం పట్టణానికి చెందిన వురిమళ్ళ ఫౌండేషన్ సప్తమ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు జాతీయ స్థాయిలో వురిమళ్ళ శ్రీరాములు స్మారక కథల పోటీలు నిర్వహించింది. ఈ పోటీలకు ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి, దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పాఠశాల విద్యార్థులు తాము రాసిన తెలుగు కథలను పంపించారు. పోటీకి వచ్చిన 350 కథలను పరిశీలించిన న్యాయనిర్ణేతలు వీటిలో నుంచి 30 కథలను బహుమతికి ఎంపిక చేశారు. బహుమతి పొందిన కథలను వురిమళ్ళ ఫౌండేషన్ పుస్తకంగా ముద్రించింది. ఈ పోటీలలో నంగునూరు మండలం రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి జి. హేమలత రాసిన అంతు చిక్కిన వింత రోగం కథ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఆర్. మేఘన రాసిన పారిశుద్ధ్య కార్మికులు కథ బహుమతికి ఎంపిక అ య్యాయి. బహుమతి పొందిన విద్యార్థులకు ఈనెల 24వ తేదీన ఖమ్మంలో జరిగిన వురిమళ్ళ ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవంలో బహుమతులు అందించారు. బహుమతులతో పాటు బహుమతి పొందిన కథలను ప్రచురించిన పుస్తకాలను అందించారు. దీంట్లో భాగంగానే వురిమళ్ళ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద చేతుల మీదుగా నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, ముద్రిత కథా సంకలనాన్ని రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.హేమలత, ఆర్.మేఘన అందుకున్నారు. ఈ సందర్భంగా రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో కథల పోటీలో బహుమతి పొందిన విద్యార్థులు జి.హేమలత, ఆర్.మేఘన లతో పాటు వీరికి కథా రచనలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు ఎస్. లలితను శనివారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు టి. కనకయ్య, ఉపాధ్యాయులు, బీరకాయల తిరుపతి, శ్రీనివాసరెడ్డి, సతీశ్ కుమార్, ఖాదర్ బాబా బాలాంజనేయులు, శంకర్, కృష్ణ, జ్యోతి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్ రాజేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# యూరియా అందించడంలో విఫలమైన ప్రభుత్వం

**- యూరియా కొరకు రైతుల రాస్తారోకో.**

**- సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి.**

దుబ్బాక, ఆగస్టు30 (తెలంగాణ పత్రిక):





రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శనివారం తొగుట సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. తొగుటలో యూరియా కోసం రాస్తారోకో చేస్తున్న రైతులకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం పలుమార్లు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేసినా యూరియా సరఫరా చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరకు గత రెండు రోజులుగా రైతులు నిద్ర హారాలు మాని తొగుట చుట్టూ తిరుగుతున్నారన్నారు. మార్పు రావాలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత తో పూర్వ పాలనను గుర్తుకు తెస్తున్నారని మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. యూరియా కొరకు పండుగ, పబ్బం లేకుండా రాత్రి పగలు, చేను చేలుక, ఆపద సంపద, వానా, ఎండా లేకుండా రైతులు తిరుగుతున్నారని, కాంగ్రెస్ ను గద్దె నెక్కించినందుకా ఈ కష్టాలు అని ఆయన ప్రశ్నించారు. యూరియా కొరత లేదనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒక్కసారి ప్రజల వద్దకు వచ్చి మాట్లాడాలన్నారు. సిద్దిపేట జిల్లాలో ఇతర మండలాలకు ఎక్కువ యూరియా సరఫరా చేస్తూ తొగుట మండలం మీద వివక్ష చూపుతున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య ధ్వజమెత్తారు. సకాలంలో రెండు, మూడు రోజుల్లో యూరియా అందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతుల రాస్తారోకో తో ఇరువైపులా వాహనాలు నిలిపోయాయి. యూరియా కావాలి, కలెక్టర్ రావాలి, కెసిఆర్ రావాలి రేవంత్ పోవాలి అంటూ నినాదాలు చేశారు. తొగుట సీఐ లతీఫ్, తహసీల్దార్ శ్రీకాంత్, ఏవో మోహన్ లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు రెండు రోజుల్లో నాలుగు లారీల యూరియా పంపిస్తామని హామీ ఇవ్వడంతో పాటు రైతులకు ముందస్తుగా టోకెన్లు ఇస్తామని తెలుపడంతో రైతులు ఆందోళన విరమించారు.

# ఉట్నూర్ సబ్ డివిజనల్ పరిధిలో నాలుగు మండలాలలో ఏకకాలంలో దాడులు



**-గుడిహత్నూర్, సిరికొండ, నార్నూర్, బోథ్,నేరడిగోండా లలో కేసుల నమోదు.**

**-5మండలాలలో 13 మంది నిందితులపై 13కేసులు నమోదు.**

**-13 కేసులలో 42 లీటర్ల గుడుంబా స్వాధీనం.**

**-ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఆగష్టు 30 :-







సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పటిష్టమైన పోలీసు చర్యలను చేపడుతున్నట్లు ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్ తెలియజేశారు. శుక్రవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఉట్నూర్ ఎఎస్పి ఆధ్వర్యంలో 4 మండలాలలో ఏకకాలంలో గుడుంబా పై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో 13 బృందాలుగా ఏర్పడి సిబ్బంది విశ్వసనీయ సమాచారం మేరకు గుడుంబా కేంద్రాలపై దాడులు చేయగా, నాలుగు మండలాలలో వివిధ గ్రామాలకు చెందిన పదిమంది పై కేసులు నమోదు చేసినట్లు వారి వద్ద నుండి దాదాపు 42 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ప్రధాని మోదీ మాతృమూర్తి పై అసభ్యకర భాష ,దూషణలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనం







-రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి .
-బీజెపి మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ డిమాండ్.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 30)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ, మాతృమూర్తిని దూషిస్తూ , అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ బోయినిపల్లి మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్,అన్నారు.
ప్రధాని మోదీ, తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, దిష్టిబొమ్మ దహనానికి యత్నించి, ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు పరశు రామ్, మాట్లాడుతూ ప్రధాని మోదీ, తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ, తల్లి పై రాహుల్ గాంధీ, బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ, తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ, తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ, ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్,జీర్ణించుకోలేకపోతుందన్నారు. , మోడీ, తల్లిని దూషిస్తూ , కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి,సుంకపాక ప్రభు, కందారపు వెంకటేష్, మిర్యాల శరత్ చంద్రారెడ్డి ,బోగోజి గంగాధర్ చారి ,స్వామి కుమార్, రాచర్ల రాజేశం, ముసుకు విజయేందర్ రెడ్డి ,జైశెట్టి ప్రశాంత్ ,తిప్పర వేణి శ్రీనివాస్, రాజు , రాజూరి కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని తల్లిపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు బీజేపీ నిరసన

నంగునూరు, ఆగస్టు 30(తెలంగాణ పత్రిక):

బీహార్ రాష్ట్రంలో దొంగ ఓట్లతో గెలవాలని కలలు కన్న కాంగ్రెస్ పార్టీ ఓటరు జాబితా సరి చేయాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని జీర్ణించుకోలేక పోతోందని బీజేపీ నాయకులు విమర్శించారు. బీహార్ ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రావు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు



పరకాల తిరుపతి రెడ్డి, బీజేపీ నాయకులు శ్రావణ్ కుమార్, రజనీకర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, తుపాకుల నరేశ్, సతీశ్ గౌడ్, పరమేశ్వర రెడ్డి, యాదగిరి, భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ , కృష్ణ ప్రసాద్, శ్రీకాంతాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఓటు చోర్ నినాదం హాస్యాస్పదమన్నారు. ఓటరు జాబితాలో దొంగ ఓట్లు ఉన్నాయనడం సిగ్గుచేటని, రోహింగ్యాలు, దొంగ ఓట్లతో బీహార్ రాష్ట్రంలో గెలుస్తామని అని కలలు కంటున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాను సరి చేయాలని తీసుకున్న నిర్ణయం అశనిపాతంగా మారిందన్నారు. దీంతో విచక్షణ కోల్పోయిన రాహుల్ గాంధీ అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం అనేది నెరవేరని కల అని తెలిపారు.

## గణేష్ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా, స్నేహ యూత్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం

-ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. పాత పాల్వంచ తూర్పు బజార్ లో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం,సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన





అనంతరం,కొత్వాల, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందలాది మంది మహిళలు, భక్తులు అన్న సంతర్పణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో,కొత్వాల, తోపాటు,పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల,సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, స్నేహ యూత్ సభ్యులు, నిర్వాహకులు పసుపులేటి సంతోష్, యాటా రాఘవ, అక్కల వినీత్, మద్దోజు రవితేజ, సాయిరి దుర్గా ప్రసాద్, బోడ్డు బాను ప్రసాద్, పెనుగొండ వినోద్, యాట నర్సింహా, యాట లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో సమగ్ర వ్యాధి వైద్య శిబిరం

తెలంగాణ పత్రిక చారకొండ:-

స్వచ్ఛంద సేవ సంస్థల సహకారంతో శనివారం మండల కేంద్రంలో మండల వైద్య అధికారులు డాక్టర్ మంజు భార్గవి, డాక్టర్ సృజన ఆధ్వర్యంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్ ఓ భీమా నాయక్, తహసిల్దార్ అద్దంకి సునీత, వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై శంషుద్దీన్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భీమా నాయక్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరమని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్య శిబిరంలో 73 మందికి క్షయ (టీబీ)



పరీక్షలు చేయడంతో 11 మందికి పాజిటివ్ రావడంతో వీరిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ మంజు భార్గవి తెలిపారు. 200 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించగా 50 మందికి మధుమేహ ఉన్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో హెచ్ఐవి, క్షయ వ్యాధి, మధుమేహ, బిపి, జ్వరాలు, సర్ది, దగ్గు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. మధుమేహ, బిపి, జ్వరం, సర్ది, దగ్గు వ్యాధులకు మందులు పంపిణీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఓ ఎన్డీవి చారి, పి హెచ్ ఎన్ కృపమ్మ, డివిజన్ అధికారి శ్రీనివాసులు, డివిజన్ టీవీ అధికారి గౌరి, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎం అలివేలు, టెక్నీషియన్లు, ఆశ వర్కర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్, టిడిపి మండల అధ్యక్షుడు సందూరి శ్రీనయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామం లోని శ్రీ లక్ష్మీ చెన్న కేశవస్వామి వారి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాలను సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మన ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో బాగంగా వేద విద్య పాఠశాలలు చాలా అవసరమని,వాటి



పునర్నిర్మాణాలు మన బాధ్యత,అన్నారు చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాల అభివృద్ధికి తన వంతుగా మూడు లక్షలతో గ్రానైట్ వర్క్ పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ఫౌండర్ వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో గొప్ప దేవాలయాల పునర్నిర్మాణాలకు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తూ ధర్మ రక్షణకు కృషిచేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వేద పాఠశాలను సందర్శించి అభివృద్ధికి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.అలాగే గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఆలయ ఫౌండర్ వెంకటేశ్వర శర్మ తో పాటు,గ్రామస్తులు పోచయ్య, కృష్ణయ్య, నరసింహ, మల్లయ్య, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య,కృష్ణయ్య,అశోక్,శ్రీను,సిద్ధు,వీరయ్య,మల్లయ్య,శ్రీనివాస్,బాలయ్య,చంద్రయ్య, నవీన్, శివ, రాజేష్,లక్ష్మయ్య,దశరథం మరియు గ్రామస్తులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి “ఉప్పల ట్రస్టు” ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన కటిక శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయ%శీ% తాండ్ర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.వారి తో పాటు తాండ్ర గ్రామంలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ వంతుగా జమ చేసి మృతుడి కుటుంబానికి 8000 రూపాయలు అందించడంతో పాటుగా మృతుడు పిల్లల చదువులకు అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,మాజీ ఉప సర్పంచ్ మైబు యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ నిరంజన్, మల్లేష్ యాదవ్, పరుశరాములు, రమేష్, యాకుబ్,నారయ్య, ఈదమయ్య,రామస్వామి,ఎల్లమ్మ, జంగయ్య, ఖాజా,బుజ్జి మరియు గ్రామస్తులు ఉన్నారు.

# వీణవంక లో జల్సాలకు అడ్డగా మారిన బీరన్న గుడి ప్రాంగణం



వీణవంక ప్రతినిధి,ఆగస్టు 30( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని బస్టాండుకు కూత వేటు దూరంలో ఉన్న బీరన్న గుడి ప్రాంగణం ముందున్న , సిమెంట్ బెంచీలు జల్సాలకు, మందుబాబులకు అడ్డాలుగా మారాయి. మే నెలలో జరిగిన బీరన్న ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని గొల్ల, కురుమ కులస్తులు వారి పూర్వీకుల జ్ఞాపకార్థం సిమెంట్ బెంచీలను, గుడి ముందు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం ఆ బెంచీలు, విలాసాలకు అడ్డాలుగా, మద్యం ప్రియులకు అడ్డాలుగా మారాయి. ప్రతిరోజు నిత్యం గుడి ఆవరణ ముందు నుండే ఎందరో రైతులు, కూలీలు వ్యవసాయ పనులకు వెళ్లి వస్తుంటారు. సాయంత్రం అయితే చాలు యువకులు, ఫోన్లు మాట్లాడడం, బెంచీలపై పై కూర్చుని గంటల తరబడి చీకట్లో చాటింగ్ చేయడం, సిగరెట్లు తాగడం, ఆ తర్వాత మద్యం సేవించడం జరుగుతుందని, దీనివల్ల గుడి ఆవరణను పూర్తిగా పాడు చేస్తున్నారని, బీరన్న భక్తులు ఆవేదన ను వ్యక్తపరుస్తున్నారు . పోలీసులు జోక్యం చేసుకొని,బీరన్న దేవాలయ ఆవరణ ముందు వరకు రాత్రి సమయాలలో పెట్రోలింగ్ చేయాలని, గొల్ల, కురుమ సోదరులు కోరుతున్నారు.

## సీఎం సహాయనిది పథకం పేద ప్రజలకు వరం

- మాల్ మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్



యాచారం ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):-

పేద ప్రజలకు సీఎం సహాయనిది పథకం వరం లాంటిదని మాల్ మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ అన్నారు.శనివారం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మాల్ టౌన్ గ్రామ శాఖ అధ్యక్షులు గిరి గాలయ్య ఆధ్వర్యంలో పందిరి నర్సింహా,గునిగంటి శివ,కందనమోని గున్నయ్య లకు మంజూరైన 1లక్ష 11 వేల రూపాయలను లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగుతుందన్నారు.అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయపడుతుందని అన్నారు.ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిక్కి రాజారెడ్డి,మాజీ సర్పంచ్ చిన్నోళ్ళ పద్మ జాంగిర్,ఉప సర్పంచ్ గెనమోని గోపాల్,కొండల్,సంకబుడ్డి జంగయ్య,గుడు గుంట్ల కృష్ణ,మారగోని దుర్గయ్య,సొప్పరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ముంబై లాల్ భాగ్ విఘ్నేశ్వరుడు వద్ద ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

-బహుమతులు అందజేసిన జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్30తెలంగాణ పత్రిక :



న్యూ బోయినపల్లి విద్యా గణపతి ఆలయ ఆవరణలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముంబై లాల్ భాగ్ విఘ్నేశ్వరుడి సందర్శనకు భక్తులు పోటెత్తారు.శుక్రవారం రాత్రి మండపంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. ఓల్డ్ బోయినపల్లి హస్మత్ పేట్ కు చెందిన లాలీనిధి నృత్యా అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. అక్షర,ప్రనీత,తేజస్వి,శ్రీయాని ఆధ్వర్యంలో 30 మంది చిన్నారులు నాట్య ప్రదర్శన చేసారు.అనంతరం మండపం నిర్వాహకులు బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ చేతుల మీదుగా జ్ఞాపికలుఅందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుకుమార్గౌడ్, రాముగౌడ్, గోవర్ధన్ రెడ్డి,జంపన రవి,రవీందర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన అధికారులు నాయకులు



(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 30)

మండల కేంద్రమైన రేగోడు లోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అధికారులు నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబర రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్త రెడ్డి, ఆర్ఐ ఫిరోజ్, ఎంపీడీవో సీతారావమ్మ, ఎస్సై పోచయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబర రావు, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు కుమ్మరి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు శంకరప్ప, చౌదర్పల్లి కాంగ్రెస్ నాయకులు దేవేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, మాజీ సర్పంచ్ మన్నె విజయభాస్కర్, నాయకులు మల్లి కార్జున్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

నార్సింగి ఆగస్టు 30 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండడంతో పంటలు కూడా నీట మునిగిపోయాయి.మునిగిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ అన్నారు.మండలంలో వర్షాల వలన దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు,కుంటలు నిండి మత్తడి దుంకుతున్నాయి.వరద నీటితో కొన్ని ప్రాంతాలలో పంట పొలాలు నీట మునిగిపోయాయి.అలా నీటితో నిండిపోయిన పంట పొలాలను పరిశీలించిగా ఇప్పటి వరకు మన మండల పరిధిలో ప్రాథమికంగా 253 మంది రైతులకు సంబంధించి 280 ఎకరాలలో దెబ్బతినట్లు ప్రాథమికంగా అంచనా వెయ్యటం జరిగిందన్నారు.పంటలకు సంబంధించి నివేదికలు తయారు చేసినట్లు చెప్పారు.నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు దివ్య,విజృంభణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

ముస్తాబాద్ ఆగష్టు 30(తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో శు క్రవారం రోజున రాహుల్ గాంధీ బిహర్ ఓటర్ యాత్ర సభలో నరేంద్ర మోదీ తల్లిని దూషించిన దానికి వ్యతిరేకంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మని మండల బిజెపి నాయకులు దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,కరెడ్ల మల్లారెడ్డి,కోల కృష్ణ,కస్తూరి కార్తీక్ రెడ్డి,బాధ నరేష్,చికోటి మహేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు,కరెడ్ల రమేష్ రెడ్డి,మీస శంకర్,నర్ర ప్రశాంత్ రెడ్డి,పెంజర్ల కళ్యాణ్,రాయం రాజు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొడకండ్ల ఆగస్టు 30(తెలంగాణ పత్రిక) :



గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ భవనంలో కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ దేశగాని శ్రీశైలం అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడలకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యంపాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదనీ, సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వవలసిన పెండింగులో ఉన్న ఎక్స్గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలని , వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలనీ అన్నారు. సేఫ్టీ మోకులు వృత్తి చేసే వారందరికి ఇవ్వాలనీ, ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపు ఇవ్వాలనీ, మెడికల్ బోర్డు విదానం తొలగించాలనీ, గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతీగీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలనీ, కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగపడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్దవంతంగా నిర్వహించాలనీ, ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలనీ లేదా కొనివ్వాలనీ, టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలనీ, తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని అన్నారు. నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జిల్లా కేంద్రంలో నెలకొల్పాలనీ, గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలన్నారు. తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకురావాలని, వేతన గీత కార్మికులకు అసోసియేట్ మెంబర్షిప్ ఇవ్వాలనీ, కనీస వేతనాలు అమలు చేయాలనీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలనీ, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలనీ, గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ ,గోపా అధ్యక్షులు కారిపోతుల దయానంద్, దూలం సతీష్,మల్లయ్య, చంద్రమౌళి,నర్మేట శేఖర్,పల్లె ఉప్పలయ్య, పనస శ్రీనివాస్ ,కప్పల లింగయ్య, కత్తి ఉప్పలయ్య,అన్ని గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన మహోత్సవం

-దళిత రత్న, అంబేద్కర్ వాది, సామాజిక ఉద్యమ నేత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పార్నంది రామయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, ప్రాథమిక పాఠశాల మచ్చర్ల పాఠశాల యందు ఎస్ జి టి. ఉపాధ్యాయునిగా సుదీర్ఘకాలంగా పనిచేస్తూ... వృత్తి దైవంగా భావించి, దళిత బహుజన వర్గాల పిల్లలకు విశేష సేవలు అందించి, నేడు పదవి విరమణ పొందు చున్నా పార్నంది రామయ్య ను ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మచ్చర్ల ప్రధానోపాధ్యాయుడు ఇ. ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథి గా మండల విద్యాశాఖ అధికారి జింజిరాల రవి కుమార్, గౌరవ అతిథిగా ట్రెజరరి అధికారి ఎండి. రఫీ, విశిష్ట అతిధులుగా ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరు నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్, ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగన్న నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలోత్ భద్రు నాయక్, గూగులోతు భాస్కర్ నాయక్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దెల వీరస్వామి, ధరావత్ భద్రు నాయక్, జిల్లా నాయకులు బి. నీలయ్య, విజయలక్ష్మి, మేడ వసంత, మోకాళ్ళ వెంకన్న, సుంచా బాలయ్య, గుండగాని కృష్ణమూర్తి, మంగీలాల్ వాక్య, మేడ జగ్గయ్య, నలమాస వెంకన్న, పి. కృష్ణమూర్తి, మండల వెంకటేశ్వర్లు, యాకూబ్, చందా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

-బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్

గంగాధర, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) :



బీహార్ సభలో ప్రధాని మోదీ తల్లిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని బీజేపీ గంగాధర మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. మధురనగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని నిర్వహించిన బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రసాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందని, మోదీ తల్లి పేదరికంలోనూ విలువలు నేర్పి దేశానికి ప్రధాని లాంటి నాయకుడిని అందించారని చెప్పారు. మోదీ 11 ఏళ్లుగా దేశాన్ని నడిపిస్తున్న పరిస్థితిని కాంగ్రెస్ జీర్ణించుకోలేక ఇలాంటి దూషణలకు దిగుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్ నారాయణ, జిల్లా ఎస్సీ మోర్చా ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సదాల భాస్కర్, ఎట్టెపు కనకయ్య, శ్రీపతి రాజేంద్ర ప్రసాద్, పెంచాల రాములు, ఆకుల మనోహర్, రేగుల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 30




జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో మాజీ సర్పంచ్ పొగల్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో 510 పైన మార్కులు తెచ్చుకున్న వారికి 5000 రూపాయలు ప్రోత్సాహకంగా అందించారు.ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ పారితోషికం తో పాటు గ్రామంలో చాల పనులు చేశారు గ్రామంతో పాటు పాఠశాల విద్యార్థిని లకు పరీక్ష సమయాలలో ఆటో ఖర్చులు కూడా పెట్టారు అని గుర్తుచేశారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ సంధ్యారాణిని అభినందించి సన్మానించారు.మాజీ సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో జీవన్ రెడ్డి సహకారంతో 80 లక్షల పనులు చేశానని తెలిపారు. అందులో స్కూల్ లో చాలా నిధులు సమకూర్చుకొని పాఠశాలని ఈ విధంగా తీర్చిదిద్దుకున్నామని అన్నారు.గతంలో ఈ పాఠశాలలో హై స్కూల్ లేదు మాజీ మంత్రి జీవన్ రెడ్డి హై స్కూల్ ప్రమోట్ చేయించారు అని గుర్తు చేశారు.ఈరోజు నా కూతురు జన్మదిన రోజున ఈ కార్యక్రమం జరిపించడం ఆనందంగా ఉంది అన్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పోరండ్ల గ్రామంతో నాకు అనుబంధం ఎక్కువ అందరితో నాకు సత్సంబంధాలు ఉన్నాయి.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విద్యార్థినులు 20 మందికి పైగా 510 పైన మార్కులు సాధించడం అభినందనీయం అన్నారు.విద్య వైద్యం ప్రధానం విద్యకి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.గతంలో నా దృష్టికి తీసుకురాగానే హై స్కూల్ గా ప్రమోట్ చేసుకోగలిగాం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ తో పాటు నియోజకవర్గానికి ఒక ఇంటి గ్రేడేట్ స్కూల్స్ ప్రభుత్వం నిర్మిస్తుంది అన్నారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు ఇచ్చి పాఠశాలల మరమ్మత్తులు చేపట్టింది అన్నారు. పోరండ్ల జిల్లా పరిషత్ స్కూల్ లో మరుగుదొడ్ల నిర్మాణం నా బాధ్యతగా తీసుకుంటాను. మరుగుదొడ్ల నిర్మాణం చేయిస్తా అని అన్నారు.విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# తెలంగాణా రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా విద్యావ్యవస్థ

-పెండింగులో రూ.8,700కోట్ల ఫీజు బకాయిలు..

-ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాకేష్..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

హాస్టల్లో విద్యనభ్యస్తిస్తున్న విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనాన్ని అందించడంలో తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ విమర్శించారు. పెద్దపల్లిలోని సిరి ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి విద్యారంగాన్ని అస్థవ్యస్థం చేసి పడేశారని,రూ.8,700 కోట్ల ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్సుమెంటు పెండింగులో ఉన్నాయని,వాటిని విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలరుషిప్పులు,ఫీజు రీయింబర్సుమెంటు అందక కళాశాల యాజమాన్యాలు ఫీజులను




విదార్థుల నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. అనుమతులు లేకుండా ప్రయివేటు కార్పోరేట్ పాఠశాలలు నడుస్తున్నాయని,నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. జిల్లావ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లలో వసతులు సరిగాలేని కారణంగా అద్దెభవనాల్లోని ఇరుకుగదుల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు.మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచకుండా తాత్సారం చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో భోధన, భోధనేతర సిబ్బంది లేకపోవడం వల్ల విద్యార్థులే పాఠాలను చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి తెలంగాణా రాష్ట్రం దిగజారిందని ధ్వజమెత్తారు. గురుకులాల్లో నిత్యకృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ పరిస్థితిలను ప్రభుత్వం అరికట్టలేక పోయిందని ఆక్షేపించారు.సకాలంలో ఫీజులు అందక డిగ్రీ కళాశాలలు మూసివేయబడ్డాయని దీనికి కారణం ప్రభుత్వ మొండి నిద్రేనన్నారు.తక్షణమే విద్యా సంస్థలను,విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని, లేనిపక్షంలో భారీ ఉద్యమాలతో ప్రభుత్వ పథనానికి శ్రీకారం చుడతామని రాకేష్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్,నగర కార్యదర్శి అజయ్, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ రాష్ట్ర కో-కన్వీనర్ మారం సందీప్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 105 అన్నా బాహు సాటే జయంతి

ముధోల్,30ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ శనివారం అన్నాబాహు సాటే 105వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో కార్మికుల హక్కుల కోసం పోరా డిన విప్లవ కర్మయోగి డాక్టర్ సాహిత్యరత్న అన్నాబాహు సాటి అని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు న్యాయం కోసం జీవితాన్ని అంకితం చే సిన మహానుభావుడని పేర్కొ న్నారు.సమాజంలో మార్పు తీ సుకురావాలంటే ఇలాంటి త్యా గాలు చేసిన నాయకుల సేవలను ప్రస్తావించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, వీడిసి అధ్యక్షులు విఠల్, క్యాషియర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ బోయిడి అని ల్,నాయకులు రోళ్ల రమేష్ , కోరి పోతన్న, తాటివార్ రమేష్, మైత్రి సాయినాథ్,మోహన్ యాదవ్, జీవన్, గోవింద్ పటేల్, బతినోళ్ల సాయి, జంబుల సాయిప్రసాద్, కుమార్, సాయినాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా...

-నాడు ఉరిసిల్లాను నేడు సిరిసిల్లగా మార్చిన ఘనత కేటీఆర్..

-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు డాక్టర్ రాజారాం మాజీ ఎంపీటీసీ కమలాకర్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కొమ్మిరిశెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఈ ప్రాంతాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు గతంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ఉరిసిల్ల గా ఉన్న సిరిసిల్లను సిరులు కలిగించే రాజన్న సిరిసిల్ల జిల్లాగా చేసిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని తెలిపారు గత బిఆర్ఎస్





ప్రభుత్వం హైలెవెల్ బ్రిడ్జి కోసం 17 కోట్లు బిఆర్ఎస్ మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 10 కోట్ల 60 లక్షలు వెచ్చించి పనులు మాత్రం చేపట్టకుండా ప్రతిపక్ష పార్టీపై మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ చేతగాని తనానికి నిదర్శనమని తెలిపారు ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్న స్థానిక ఎన్నికల నిర్వహించకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అంతర్యం ఏమిటో తెలియజేయాలని తెలిపారు ఇప్పుడు మా పార్టీపై మాట్లాడే కాంగ్రెస్ నాయకులు ఒకప్పుడు మా పార్టీలో ఉండి మా పార్టీతో లబ్ది పొంది ఇప్పుడు వారు మా పార్టీపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు కాంగ్రెస్ నాయకుల్లారా అధికార దాహం కోసం పార్టీలు మారే వారి పట్ల తస్మాత్ జాగ్రత్త ఉన్నారు ఇప్పటికైనా మండలంలో డబుల్ రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణ రావు. సింగిల్ విండో డైరెక్టర్ భూపతి సురేందర్. పట్టణ అధ్యక్షులు వెంకట యాదవ్. మాజీ ఎంపిటిసి లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి. ఎగదండి స్వామి, గోగు లింగం యాదవ్, కొమిరిశెట్టి లక్ష్మణ్, మండల యువజన నాయకులు రత్నాకర్, ఎడబోయిన రాజు,దయాకర్ రావు. చేరాల వెంకటస్వామి గౌడ్, గంధ్యడపు రాజు,డాక్టర్ రాజారాం,ధ్యానబోయిన రాజేందర్,వహీద్ ,చెవుల మల్లేశం, పిట్ల శ్రీమతి, రెడ్డిమల్ల రాజనర్సు, పిట్ల బాబు, నర్సింగరావు, ఎగదండి రవి, బండ రమేష్, ఇరిగి సందీప్, ధనరాజ్, కుతుబ్, మీను, దేవేందర్,శ్రీనివాస్ తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ గా లోడంగి అశోక్ యాదవ్

దేవరుప్పుల, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన లోడంగి అశోక్ యాదవ్ పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమితులైనట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమించినందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు హనుమండ్ల ఝాన్సీరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి పది అప్పగించేందుకు కృషి చేసిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరిని కలుపుకొని పార్టీ కోసం కృషి చేస్తానన్నారు.

# వ్యవసాయ రైతులకు తెలియజేయునది యాంత్రీకరణ 2025-26

తెలంగాణ పత్రిక. ఆగస్టు 30.బోధన్

సన్న- చిన్నకారు,మహిళా రైతులు మరియు ఎస్సీ ఎస్టీ రైతులకు మొదటి ప్రాధాన్యత. దరఖాస్తు కు చివరి తేదీ ఈ నెల /ఆగస్టు 31 వరకు.. తెలంగాణ ప్రభుత్వము వ్యవసాయ శాఖ నేటి నుండి నూతన వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను రైతుల కోసం వివిధ యాంత్రికరణ పనిముట్లు పై (%ూజ,ూ%, మహిళ, చిన్న, సన్నకారు 50% శాతం, మిగితా రైతులకు 40% శాతం రాయితీ తో ఈ పథకం అందజేస్తుంది. ఇందులో భాగంగా 14 రకాల యంత్ర పరికరాలు రాయితీపై అందచేయనున్నారు. ఇందులో చేతి పంపులు, పవర్ స్ప్రేయర్స్, రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్స్, కల్టీవెటర్, ప్లవ్, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్, ట్రాక్టర్ తో దమ్ము చేసే పరికరాలైన భోజ చేసే పరికరాలు, మన మండలానికి కేటాయించడం జరిగింది.కావున పనిముట్లు కావాల్సిన రైతులు తమ యొక్క పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, పాస్ ఫోటో మరియు ట్రాక్టర్ తో నడిచే పరికరాలు కొరకు కావాల్సిన రైతులు వారి పేరు మీద ఆర్ సి ఉండవలెను, పూరించిన దరఖాస్తు ఫారాలను అందజేయ గలరు. వ్యవసాయ శాఖ అధికారి సాయి చరణ్.

# గత బీఆర్ఎస్ హాయంలో అభివృద్ధి పనులపై విచారణ చేపట్టాలి

ముధోల్,30ఆగస్టు(తెలంగాణ పత్రిక)

గత బీఆర్ఎస్ హయాంలో 10 సంవత్సరాలలో అవినీతి అక్ర మాలకు పాల్పడిన వారిపై క్యాసి విజిలెన్స్ సిబీఐ విచా రణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హాయంలో మిషన్ కాకతీయ చెరువుల మరమ్మ త్తు, ఉపాధి హామీ పథకంలో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీల లో అక్రమాలు అయ్యాయ న్నారు.పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన ధాన్యం



నిల్వ గో దాంలు, సిఆర్ఎఫ్ నిధుల కిం ద వేసిన బోరు మోటర్లు, బాస ర ట్రిబుల్ ఐటీ లో జరిగిన వివి ధ అభివృద్ధి పనులపై, పేదల కు సంబంధించిన చేసిన కబ్జా లపై బాసర జ్ఞాన సరస్వతి ఆ లయాభివృద్ధి పనులపై ఆధా రాలతో విజిలెన్స్ అధికారు లకు ఫిర్యాదు చేయనున్నా మని అన్నారు. అతి త్వరలో 10 సంవత్సరాల కాలంలో జరిగిన అవినీతిని గుట్టు చప్పుడును ప్రజల ముందు పెడతామని మీడియా సమావే శంలో తెలియజేశారు.విచార ణ త్వరలో జరుపకపోతే కాంగ్రె స్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కు దిగుతామని తెలియజే శారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్, పల్లె నాగేష్, దిగంబర్, సోషల్ మీడియా కన్వీనర్ నజిం హైమద్ తోపాటు తదితరులు న్నారు.

# సింగరేణి విద్యా వ్యవస్థ బలోపేతం చేయాలని కోట శివశంకర్ వినతి

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30 ( తెలంగాణ పత్రిక)

సింగరేణి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ విజ్ఞప్తి చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలకు సంబంధించిన పలు సమస్యలపై సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిఎం ఎడ్యుకేషన్ వెంకటాచారి వద్ద వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోట శివశంకర్ మాట్లాడుతూ, నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు సింగరేణి విద్యాసంస్థల్లో చదువుకుంటున్నారని, వీరి వద్ద ఫీజులు వసూలు చేయకూడదని పేర్కొన్నారు. గోల్డెన్ జూబ్లీ పేరుతో అనవసరమైన జల్సాలు జరుగుతున్నాయని,



దాంతో పాఠాలు సరిగా జరగడం లేదని ఆక్షేపించారు. అకాడమిక్ క్యాలెండర్ నష్టపోకుండా గోల్డెన్ జూబ్లీ వేడుకలను రద్దు చేసి, దాని స్థానంలో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడియేషన్ (%చీూూజ%) పర్యటనకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలను ప్రక్షాళన చేసి, వాటికి అటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని కోరారు. ఫీజు రీయింబర్స్మెంట్ ఉన్న విద్యార్థులందరికీ ఉచిత విద్యను అందించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ మంజూరు కాకపోతేనే ఫీజులు వసూలు చేయాలని, కానీ కొంతమంది ప్రిన్సిపాళ్లు ముందే ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించి, దీనిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. మహిళా కళాశాలల్లో భద్రత ఉండటంతో అనేక మంది మహిళా విద్యార్థులు చేరుతున్నారని, కాబట్టి సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిఎం ఎడ్యుకేషన్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

-కంటోనిపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

వెల్దండ మండలం కంటోనిపల్లి గ్రామానికి చెందిన తోట సుచిత్ర అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 60 వేల రూపాయల చెక్కును బాధితురాలు తోట సుచిత్ర కుటుంబ సభ్యులకు అందజేశారు.మాజీ సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ వివిధ రకాల వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో చందు రెడ్డి ,మల్లేష్ ,వంశీ ,ప్రవీణ్ ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఓటర్ లిస్ట్ నుండి తొలగించండి

-మందమర్రి ఎంపీడీవో, తహసిల్దారులకు వినతి పత్రం



మందమర్రిటౌన్ ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

మందమర్రి పట్టణవాసులు కొందరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మందమర్రి గ్రామీణ ప్రాంతాలలో ఓటరుగా నమోదు చేయించుకున్నారు అట్టివారినీ ఓటరు లిస్టుల నుండి తొలగించాలని కోరుతూ, కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి సిపిఐ బిఎస్పి నాయకులు మందమర్రి ఎంపీడీవో మరియు తహసిల్దార్లకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు నీలయ్య, బిఆర్ఎస్ నాయకులు వేల్పుల రవి, బిజెపి నాయకులు గిర్నాటి జనార్దన్, సిపిఐ నాయకులు కామెర దుర్గారాజ్, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల స్థాయి కళా ఉత్సవ్




కొడకండ్ల ఆగస్టు 30 ( తెలంగాణ పత్రిక):

మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం మండలస్థాయి కళా ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ అయిత భాను ప్రసాద్ ప్రారంభించి ప్రతి విద్యార్థి అనేక రంగాల్లో పరిణితిని సాధించాలని అప్పుడే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా కొడకండ్ల మండల ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి,ఎంఈవో గ్రేస్ కేజీయా రాణి, ఏడునూతల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసినారు. ఈ పోటీలలో అనేక విభాగాల్లో కొడకండ్ల లో కల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విభాగం వారు అత్యధిక బహుమతులు గెలుచుకున్నారు. అతిథులు బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు అభినందనలు తెలిపినారు.

## జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



దేవరుప్పుల, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనగాం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి కల్లూరి జితేందరెడ్డికి జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు రావడంతో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచు కోవాలన్నారు. లక్ష్యాలను సాధించుటకు ప్రతిరోజు కళాశాలకు హాజరై అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలపై శ్రద్ధ వహించినట్లయితే మీకున్న లక్ష్యాన్ని చేరవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కుక్కలు మొరిగినట్లు శబ్దం చేసే మైకుతో పంటలకు రక్షణ

-మైకు శబ్ధంతో తగ్గిన కోతుల బెడద

నంగునూరు, ఆగస్టు 30(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రైతు వినూత్న ఆలోచన సిద్ధన్నపేట గ్రామానికి చెందిన రైతు కోతులు అడవి పందుల నుంచి పంటను కాపాడుకునేందుకు వినూత్న ఆలోచన చేశాడు. సిద్ధన్నపేట గ్రామానికి చెందిన గుండెబోయిన కనకయ్య రెండు ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశాడు. కోతులు, అడవి పందులు పంటపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. దీంతో తన పంటను కాపాడుకునేందుకు వినూత్నంగా ఆలోచించాడు. కుక్కల అరుపులు గట్టిగా వినిపించే మైకు ఏర్పాటు చేసుకుని కోతులు, మొక్కజొన్న పంటను రక్షించుకుంటున్నాడు. కుక్కలు మొరిగినట్లుగా శబ్దం చేసే మైకును రూ.800 పెట్టి కొనుగోలు చేసి తన పొలంలో అమర్చాడు. ఈ మైలు నుంచి వచ్చే శబ్దం అచ్చం కుక్కలు అరుస్తున్నట్లుగానే ఉండడంతో కోతులు, అడవి పందులు మొక్కజొన్న చేనులోకి రావడం లేదు. మైక్ వాడుతున్న తర్వాత కోతుల బెడద తప్పిందని గుండెబోయిన కనకయ్య తెలిపాడు. రైతు ఆలోచనను గ్రామస్థులు అభినందించారు.

# వరదలు తగ్గిన కోలుకోని జి ఆర్ కాలనీ వాసులు

-వరదలు తగ్గిన ఇండ్లలోనికి వెళ్లలేని పరిస్థితి
-కాలనీలో పర్యటించిన కలెక్టర్
-ఆర్ డి ఓ విద్యుత్ మున్సిపల్ అధికారులు.

కామారెడ్డి టౌన్, ఆగస్టు 30 ( తెలంగాణ పత్రిక )





కామారెడ్డి పట్టణంలో భారీ వర్షాలకు జి ఆర్ కాలనీని వరదలు ముంచెత్తిన విషయము తెలిసిందే. శనివారము ఆర్డిఓ తో పాటు వివిధ శాఖల అధికారులు, జి ఆర్ కాలనీలో పర్యటిస్తూ పునరుద్ధరణ పనులు వేగవంతం చేశారు. జి ఆర్ కాలనీ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం నీటితో మునిగిపోవడం వల్ల ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం పాడైపోయాయి. టీవీలు ఫ్రిజ్లు ఇంటి సామాగ్రి ఏది కూడా మిగలకుండా బురదమయం అయ్యాయి. వరదలు తగ్గిన, ఇళ్లలోనికి వెళ్ళలేని పరిస్థితి. వంట సామాగ్రి సైతం లేక తిండి కోసం ఎదురుచూస్తున్న కాలనీవాసులు. ఏ ఇంట్లో చూసినా కన్నీటి గాదలే. విద్యార్థుల పుస్తకాలు, సర్టిఫికెట్లు పాసుబుక్కులు, ఆధార్ కార్డులు, విలువైన డాక్యుమెంట్లు, వంట సామాగ్రి పనికిరాకుండా పోయాయి. జి ఆర్ కాలనీలో కార్లు సైతం కొట్టుకుపోయాయి. దీన్నిబట్టి చూస్తే వరద ఎంత తీవ్రంగా వచ్చిందో అర్థమవుతుంది. ప్రధాన కాలువ ఇరుకుగా మారిపోవడంతో వరదలు జి ఆర్ కాలనీని ముంచెత్తినాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. జి ఆర్ కాలనీలో ఎవరిని కదిలించిన లక్షల్లో నష్టపోయామని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. కాగా ఈ విపత్కర పరిస్థితిలో పార్టీలను సైతం పక్కన పెట్టి నాయకులు ప్రజలకు తమకు తోచిన విధంగా సహాయం చేశారు. యువత కుల మతాలు మరచి, ముందుండి ఆహార పానీయాలు అందించారు. స్థానిక నాయకులు ప్రజలకు ధైర్యం చెబుతూ వరదల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముఖ్యంగా పోలీస్ వారు తమ ప్రాణాలను పణ%శీ%గా పెట్టి ఎంతోమందిని కాపాడారు. ఈ విషయంలో పట్టణ ప్రజలు కామారెడ్డి పోలీసులను అభినందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాణ నష్టం జరగకుండా చూడడం ఎంతో అభినందనీయం. ముంపుకి గురైన ప్రాంతాల్లో, పునరావస కేంద్రాలలో జిల్లా కలెక్టర్ భోజనం, త్రాగునీటిని, దుప్పట్లను అందించారు. విద్యుత్ శాఖ వారు వెను వెంటనే స్పందిస్తూ విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బందితోపాటు అధికారులు అందరూ బాధితులకు సహాయం చేశారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

-ఉదయం నుంచి క్యూ కట్టిన రైతులు
-అయినా దొరకని యూరియా బస్తాలు

నంగునూరు, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):





యూరియా బస్తాల కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని పీఏసీఎస్ వద్ద శనివారం యూరియా టోకెన్లు జారీ చేయగా, టోకెన్ల వారీగా రైతు వేదిక వద్ద బస్తాలను పంపిణీ చేశారు. యూరియా బస్తాల కోసం వెయ్యి మందికి పైగా శనివారం తెల్లవారుజాము నుంచి క్యూ కట్టారు. వరుసలో నిలబడినప్పటికీ రైతులందరికీ సరిపోయే బస్తాలు దొరకక పోవడంతో రైతుల నిరాశతో వెనుదిరిగారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలు తీరడం లేదు. ఇందుకు యూరియా కోసం రైతులు క్యూ కట్టడమే సజీవ సాక్ష్యం. కేవలం 560ల బస్తాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో సగం మందికి కూడా యూరియా దక్కలేదు. రాజగోపాల్ పేట పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గంటల తరబడి వేచి చూసిన రైతులు యూరియా దొరకదని తెలిసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వంపై ఆవేదనను వెళ్లగక్కారు. యూరియా అందుబాటులో లేక పంటల సాగుకు తాము ఇబ్బందులు పడుతుంటే, కొరత లేదని ప్రభుత్వం చెప్పడంపై రైతులు మండి పడ్డారు. ప్రభుత్వం సరైన ప్రణాళికతో యూరియాను అందుబాటులో ఉంచడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియాను రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. యూరియా లేక తమ పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# గంభీరావుపేటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

-దేశ ప్రధాని తల్లి పై వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు
-మండల బిజెపి అధ్యక్షులు కోడే రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 30





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా బీహార్ ఎన్నికల్లో దేశ ప్రధాని తల్లిపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమని మహిళలను గౌరవించకుండా మాట్లాడడం సరికాదని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మరోసారి దేశ ప్రధాని పై వారి తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చేరుతామంటూ రాహుల్ గాంధీని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ ప్రధాన కార్యదర్శి విగ్నేష్ నాయకులు గంట అశోక్, నాయకపు నరేష్ తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ కు బహిరంగ క్షమాపణ

- చెప్పిన మట్టి వ్యాపారి దండుగుల కృష్ణ

ఇబ్రహీంపట్నం ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):-



ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మట్టి తరలిస్తున్న దండుగుల కృష్ణ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ పై శుక్రవారం పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు పై క్షమాపణ చెప్పారు.మంకాల కరుణాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయంపై దండుగల కృష్ణ శనివారం వివరణ ఇస్తూ తను చేసినదంతా అసత్య ఆరోపణలని,తన ఫిర్యాదుని వెనక్కి తీసుకోవడం జరిగింది అన్నారు.పత్రిక విలేకరి ముసుగులో ప్రోత్బలంతో ఆరోపణలు చేశానని వివరణ ఇచ్చారు.తాను ఉద్దేశపూర్వకంగా చేయలేదని,ఇలాంటి అసత్య ఆరోపణలు ఇంకెప్పుడూ చేయనని అందరి సమక్షంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ కు బహిరంగ క్షమాపణ కోరుతున్నానని తెలిపారు.ఆయన ప్రతిష్టకు ఎలాంటి భంగం కలిగిన దానికి పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

# బోధ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి : వైద్యులు

పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 30 తెలంగాణ పత్రిక




పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భాగ్య హెల్త్ క్లబ్, జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమం సంయుక్త ఆధ్వర్యంలో బోధ వ్యాధి (లింఫాటిక్ ఫైలేరియాసిస్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ శశికర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ - లింఫాటిక్ ఫైలేరియాసిస్ అనేది బోధ వ్యాధిగా పిలుస్తారని, తొలిదశలో లక్షణాలు స్పష్టంగా కనిపించకపోయినా వ్యాధి తీవ్రమవుతుందని వివరించారు. ఫైలేరియా పరాన్న జీవులు సూక్ష్మదశలో మైక్రో ఫైలేరియా రూపంలో రక్తంలోకి ప్రవేశించి, దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని చెప్పారు. ఈ వ్యాధిని నివారించడానికి రెండు సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు డిఇసి మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిఇసి గుళికలను వైద్యులు స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, భాగ్య హెల్త్ క్లబ్ కన్వీనర్ శ్రీమతి ఆర్.శివ దీప్తి, కమిటీ సభ్యులు కరుణాకుమారి, డాక్టర్ వెంకటేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ గారికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.30

క్షమాపణ చెప్పాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ నిరసన, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధంకు యత్నం, అడ్డుకున్న పోలీసులు ఒక్క పేద తల్లి కుమారుడు 11 ఏండ్లుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక మోదీ గారి మాతృమూర్తి గారిపై దూషణలు చేయడం సిగ్గుచేటు – బత్తుల శంకర్ బాబు





ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత ప్రధానమంత్రి గౌ.శ్రీ. నరేంద్ర మోదీ గారి మాతృమూర్తి గారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టగా, బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధంకు యత్నం చేయగా, పోలీసులు అడ్డుకున్నారు. కాసేపు పోలీసులకు బీజేపీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఓటర్ అధికార్ యాత్రలో భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ గారి మాతృమూర్తి గారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాహుల్ గాంధీ సమక్షంలో దూషణలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ దేశంలో 11 ఏండ్లుగా ఒక్క నిరుపేద తల్లి కుమారుడు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక గౌ. మోదీ గారి తల్లిని దూషణలు చేయడం వారి అహంకారానికి, పరాకాష్టకు నిదర్శనమని అన్నారు. రాజకీయంలో విమర్శ, ప్రతి విమర్శ ఉండాలి తప్ప ఈ రకంగా చనిపోయిన తల్లిని దూషణలు చేయడం ఘోరమైన విషయమని చెప్పారు. రాజ్యాంగానికి విరుద్ధంగా దేశ అత్యున్నత స్థాయిలో ఉన్న భారత ప్రధానమంత్రి మోదీ గారిని అమర్యాదగా మాట్లాడి, వారి తల్లిని కించపరిచే విధంగా మాట్లాడటం సబబు కాదని హెచ్చరించారు. ఓటు చోరీ పేరుతో దేశ వ్యాప్తంగా ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగి మీరు గెలిచారా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ గారు మచ్చలేని వ్యక్తిత్వం, నిజాయితీగా దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుంటే. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎక్కడ పాలుపోకా ఓట్ చోరీ అని యాత్రలు చేస్తుందని ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగానికి లోబడి ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసి దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పడుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు మింగుడు పడటం లేదన్నారు. వెంటనే రాహుల్ గాంధీ గారు భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ గారికి క్షమాపణ చెప్పాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్ చేస్తూ, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు బొప్పి శెట్టి సాయిరాం, వడ్డెపల్లి లక్ష్మయ్య, అక్కన్నపేట మండల కార్యదర్శి బానోతు అనిల్ నాయక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రైనా నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, తోట సమ్మయ్య, కురిమెల్ల శ్రీనివాస్, వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, లకవత్ శారద, బీజేపీ నాయకులు విశ్వనాథుల యాదగిరి, బీసా శ్రీకాంత్, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన వంగ సుధాకర్

-సన్మానం చేసిన చిగురుమామిడి మండల కళాకారులు..

చిగురు మామిడి,ఆగస్టు30 (తెలంగాణ పత్రిక)



:తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్ స్కూల్ అసిస్టెంట్ గా శనివారం ఎల్లారెడ్డిపేట జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవీ విరమణ చేయడం జరిగింది.ఆయన 40 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్ది మహోన్నత స్థాయికి తీసుకొచ్చరు అలాగే కళా రంగంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా కళాకారులకు చేయూతనిస్తూ మారుమూల పల్లెలకు కూడా రాత్రనక పగలనక పిలవగానే వెళ్లి ఎన్నో కార్యక్రమాలు విజయవంతం చేస్తూ కళలకు పూర్వ వైభవం తీసుకొచ్చారు వారి పదవి విరమణ కార్యక్రమానికి చిగురుమామిడి మండల కళాకారులు హాజరై మెమొంటోతో సత్కరించి శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు మండల ఉపాధ్యక్షుడు ముసాపూర్ సంపత్ సంయుక్త కార్యదర్శి కుతాడి కొమురయ్య తదితరులు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవం సెప్టెంబర్ 5 న ఏర్పాటు

కోదాడ : ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)



నిమజ్జనఇన్ పండితుల సూచనల సలహాలు మేరకు మరియు ధర్మవద్దంగా కూడా సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం గణేష్ నిమజ్జనాన్ని చేసుకోవాల్సిందిగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ సమితి కోరుకుంటుంది. ఏడవ తారీఖున చంద్రగ్రహణం ఉన్నది. కాబట్టి 6 వ తారీకు ఉదయం 11 గంటలనుండి గ్రహణ వెద్ద గ్రహణ శూల ఉంటుంది. వేద పండితులు సూచించడంతో ఆరోజు ఉదయం 11:00 గంటలకు కల్లా నిమర్జనం అవ్వటం అసాధ్యం కాబట్టి కోదాడ లో వేద పండితులకు గురుతుల్యులు శ్రీ వావిరాల లక్ష్మి నారాయణ శాస్త్రి గారి సూచనలు, సలహాల మేరకు ఈ నిర్ణయాన్ని గణేశుని భక్తులందరికీ తెలియజేయడం జరుగుతుంది.అందరూ కూడా గురువారం రోజునే అనగా 4వ తారీఖు సెప్టెంబర్ రోజునే సాయంత్రం పూట వినాయకుని పూజ అనంతరం స్వామివారిని కదిలించి,శుక్రవారం 05.09.25 న నిమర్జనం చేయవలసిందిగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ కోరుకుంటున్నది . కావున గణేష్ విగ్రహ మండప నిర్వహాక కమిటీల వారు ఇట్టి నిర్ణయానికి కట్టుబడి నియోజకవర్గ గణేష్ ఉత్సవ సమితికి మరియు అధికారులకు సహకరించవలసిందిగా కోరుచున్నాము.ఇట్టి కార్యక్రమంలో రాజశేఖర్ శర్మ, కృష్ణ చైతన్య, జశ్వంత్ శర్మ, చిన్న రామప్పయ్య, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కనగాల నారాయణ, నూనె సులోచన, బోలిశెట్టి కృష్ణయ్య, వేలుఓలు చిట్టిబాబు, మండపనిర్వాహకులు బత్తినేనిఅఖిల్, ,యాదనవీన్ ,మేళ్లచెరువు హనుమంత రావు , నాగేశ్వరరావు, గ, బొమ్మ కంటి నాగేశ్వరరావు , రాజేష, రాకేష్ , కొమ్ము రాంబాబు , జమ్ముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల పై ప్రత్యేక సమావేశం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,30)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం శనివారం రోజున మండల పరిషత్ కార్యాలయము బోయినిపల్లి నందు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన మండల స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, అందరు హాజరు అయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా అలాగే పోలింగ్ స్టేషన్ల యొక్క తుది జాబితా ప్రకటన కొరకు ఏమైనా అభ్యంతరాల స్వీకరణ గురించి సమావేశాన్ని ఏర్పాటు చేయడము జరిగింది.పార్టీల నాయకులు, ఓటర్ లిస్టులలో మార్పులు చేర్పులు యదవిదిగా ఉన్నట్లు గుర్తించినట్టు తెల్పినారు. అట్టి ఓటర్ లిస్ట్ ను కార్యదర్శులకు సరిచేయమని చెప్పారు.

## అఖిలపక్ష నాయకులతో అధికారుల సమావేశం

ముధోల్,30ఆగస్టు(తెలంగాణ పత్రిక)



రానున్న సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల పార్టీల నాయకులతో ముఖ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో శివకుమార్ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో గల పోలింగ్ కేంద్రాలలో ఏవైనా క్రమబద్ధీకరణ గురించి,ఓటర్ల జాబితా సవర ణలు, అభ్యంతరాలు అఖిల పక్ష నాయకుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ, స్థానిక సమస్యల గురించి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు రావుల గంగారెడ్డి, సుదర్శన్,తాటివార్ రమేష్, పల్లె నాగేష్, గంధం లింగన్న, బండారి గంగాధర్, శ్రీకాంత్ , బత్తి నోళ్ళ సాయి, మైత్రి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# లోన్ల పేరుతో ఘరానా మోసం




గంగాధర, ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండలం పత్తికొంటపల్లి గ్రామానికి చెందిన రైతు గంగాధర అంజయ్య ఇల్లు నిర్మించుకోవడానికి రుణం కోసం ప్రయత్నించగా రుద్రాక్ష మల్లయ్య, కడపల రాజమల్లయ్య సూచన మేరకు మధురనగర్ ఎక్స్‌రోడ్డు వద్ద “అంజనిపుత్ర లోన్స్ అండ్ ఇన్సూరెన్స్ కన్సల్టెన్సీ” పేరుతో ఆఫీస్ నిర్వహిస్తున్న దోమల రమేష్‌ను సంప్రదించాడు. రమేష్ 15 లక్షల రూపాయల రుణం ఇప్పిస్తానని హామీ ఇస్తూ, అంజయ్య వద్ద నుంచి 60 వేల రూపాయలు ప్రాసెసింగ్ ఫీజు పేరుతో వసూలు చేసినట్లు సమాచారం. అయితే రుణం మంజూరు కాకపోగా, రమేష్ మోసం చేసినట్లు బయటపడింది. ఇదే తరహాలో మరికొంతమంది బాధితులు కూడా రుణం కోసం దాదాపు రెండు లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలిసింది. ఈ ఘటనపై బాధితులు పోలీసులను ఆశ్రయించగా, బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన సుందర్ రామ్ రెడ్డి

దేవరుప్పుల ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):



మండలంలోనినీర్మాల గ్రామానికి చెందిన లేగ నరసింహారెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఆయన ఓదార్చారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో పలుకారణాలతో మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాడబోయిన ఐలయ్య, కుతాటి నరసింహులు, ఎడ్ల రవి, సుద్దపెల్లి ఎర్రన్న, మల్లిపెద్ది నవీన్ రెడ్డి, ఇంటి మల్లారెడ్డి, కాడబోయిన యాదగిరి, కాసర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పార్టీలనాయకులు సమన్వయంతో అభ్యంతరాలు సరిచేసుకోవాలి

-మండల ప్రేత్యేక అధికారి సీతారామ్ నాయక్ -



మోతె :ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

ఓటర్ల లిస్ట్ లో అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియ జేయాలని మండల ప్రేత్యేక అధికారి సీతారామ్ నాయక్ అన్నారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయం లో ఏర్పాటు చేసిన మండలం లోని అన్ని పార్టీ ల మండల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ వివిద గ్రామాలలో ఓటర్ లిస్ట్ లోని తప్పులను సరిచేసుకొని డబుల్ ఓట్లు లేకుండా అన్ని పార్టీల నాయకుల సహాయ సహకారాలతో ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండగా ఒకరు కొకరు సహకారం తో చనిపోయిన ఓటర్లను గుర్తించి వార్డుల వారీగా విభజన చేసుకోవాలని వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులకు అధికారులకు వివరించారు ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ యం వెంకన్న , యం పి డి వో ఆంజనేయులు , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , బి జె పి మండల అధ్యక్షులు శంకర్ నాయక్ , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు , సి పి యం మండల కార్యదర్శి ములకూరి గోపాల్ రెడ్డి , టిడిపి మండల నాయకులు అండెం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలి

సంగారెడ్డి ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పోలీస్ చట్టం అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఇలాంటి ధర్నాలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఆందోళన కార్యక్రమాలు ను నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఎవరైనా కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా అనుమాధినితులు ఎక్కడ కనిపించినా పీఎస్ కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. విపత్తులో భాగంగా అందరు ప్రజలు శాంతిభద్రతకు భంగం కలిగించకుండా అందరూ ఒకదాటిపై ఉండాలని ఆయన స్పష్టం చేశారు వినాయక నిమజ్జనంలో ఎవరి వారు సామరస్యకంగా నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో గొడవలు పడిన సభలు సమావేశాలు పెట్టినా కఠినమైన శిక్షలు ఉంటాయని శాంతిభద్రతకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు

## జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 30)



అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ అన్నారు, శనివారం రేగోడు మండలంలో ఉన్న పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. అదేవిధంగా వర్షాలకు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ఏవో జావిద్, ఏఈవోలు మహేష్, భూలక్ష్మి రైతులు ఉన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాని కి సరిహద్దులు కేటాయింపు

-జిల్లా విద్యుత్ శాఖ సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్

భీమారం ఆగస్టు 30 తెలంగాణ పత్రిక:



భీమారం మండలం నరసింగాపూర్ గ్రామంలో సబ్స్టేషన్ నిర్మాణం కొరకు స్థలానికి సరిహద్దులు నిర్వహిస్తున్న జిల్లా విద్యుత్ శాఖ సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్, మరియు సర్వేర్ నాగరాజు. సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల చుట్టుపక్కల గల నాలుగు ఐదు గ్రామాలకు అధిక లోడు లేకుండా నిరంతరాయంగా కరెంటు సరఫరాకు అనుకూలంగా ఉంటుందని సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ దుర్గం మల్లేష్, భీమారం మండల ఏఈ బి శంకర్, లైన్ ఇన్స్పెక్టర్ రాయమల్లు,కొక్కుల నరేష్, జెంగిలి గట్టయ్య, పెద్దల బాపు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర ఆలయంలో అపచారం

-అన్యమతస్తుల చేత భీమేశ్వర దేవాలయ అభివృద్ధి పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ను వెంటనే తొలగించాలి



వేములవాడ, ఆగస్టు,30, తెలంగాణ పత్రిక.

వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేవస్థానం ఈవో రమాదేవి గారికి లిఖితపూర్వకంగా పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనీ వినతి పత్రం ఈయడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ భీమేశ్వరాలయం అభివృద్ధిలో భాగంగా ఈరోజు అన్య మతస్తులు చెప్పులు వేసుకుని గుడి లోపట పనులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసి ఈవో గారికి వెంటనే సదరు కాంట్రాక్టర్ ను తొలగించి వేరే కాంట్రాక్టర్ను నియమించి పనులు ప్రారంభించాలని తెలియజేశారు అలాగే భీమేశ్వరాలయం మాదిరిగానే రాజన్న ఆలయం కూడా డెవలప్మెంట్లో భాగంగా దర్శనాలు నిలిపివేయకుండా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు బిజెపి నాయకులు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన ప్రదర్శనలో పాల్గొన్న



-ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 30(తెలంగాణ పత్రిక)

గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఖాళీ యూరియా బస్తాలతో నిరసన యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం వరకు గణపతి బప్పా మోరియా కావాలయ్యా యూరియా అంటూ నినాదాలు రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని నినాదాలు రేవంత్ దోషం రైతన్నకు మోసం అంటూ నినాదాలు

## విఘ్నహార ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలిముఖ్య అతిథిగా తుమ్మలలియుగేందర్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలోని విఘ్నహార ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీవినాయక స్వామి ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజ కార్యక్రమం శనివారం నాడు ఆధ్యాత్మిక శోభతో నిర్వహించబడింది ఈ ప్రత్యేక పూజలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారికి కుంకుమార్చన చేసి, కుటుంబ సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. సాంప్రదాయ మంగళవాయిద్యాలు, భక్తి గీతాల నడుమ వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుమ్మల యుగందర్, నూర్ బాషా నగర అధ్యక్షుడు, షేక్ లతీఫ్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ హాజరై వినాయకుని ఆశీర్వాదాలు పొందారు,ఈ



సందర్భంగా కమిటీ సభ్యులు మేలిమి దినేష్ నాయుడు, వంగవీటి శబరి, నీలం అనంత్‌కుమార్, కర్రి మనోహర్, జజ్జరి రిషిత్, జజ్జరి మోహనా చారి, నీలం పవన్, కన్నెకంటి నాగరాజు చారి, మహేష్ ముండ్ల, రాయపూడి శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు,ముఖ్య అతిథులు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందించే వేదికలు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యంతో జరిగే కుంకుమ పూజలు కుటుంబాలను కలుపుతూ, భక్తి



భావాన్ని మరింత బలపరుస్తాయి" అని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు, మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సాగుకు స్వస్తి, యూరియా కోసం రైతన్నల కుస్తీ

-యూరియా కోసం రైతన్నల తండ్లాట, కాంగ్రెస్, బిజెపిల దొంగాట

-తక్షణమే యూరియా ఇవ్వాలని రోడ్డుపై బైఠాయించిన రైతులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో యూరియా ఇవ్వాలని రైతులు రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అదును సమయంలో యూరియా అందక పంటలు నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి డిమాండ్ మేరకు యూరియా దిగుమతులు లేకపోవడం వల్ల రైతుల ఆగ్రహానికి గురవుతున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను



కూడా, ఒక ఓట్ బ్యాంక్ గానే చూసే, ముసలి కన్నీరు కార్చే ఈ రాజకీయ నాయకులలో మార్పు రానంతవరకు రైతులకు ఈ గోసలు తప్పవు అని రైతులు వాపోయారు. రైతులు అందరూ రాజకీయంగా విడిపోయి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారనే మనోధైర్యంతోనే రాజకీయ నాయకులు, రైతుల జీవితాలతో



ఆటలాడుకుంటున్నారనే వాస్తవాన్ని రైతులందరూ గమనించనంతవరకు, రైతులకు ఈ గోసాలు తప్పవని, ఇప్పటికైనా రైతులందరూ రాజకీయాలను పక్కనపెట్టి, ఏకం కాకపోతే మునుముందు రైతులు హరిగోశ పడక తప్పదని, మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు, వ్యాఖ్యానిస్తున్నారు.

## జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న

-టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,30 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో జ్యోతి యోజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో 47వ సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండడంతో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఉత్సవాలలో పాల్గొన్నారు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సంఘం సభ్యుల కోరిక మేరకు నూతన భవన నిర్మాణానికి మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని



హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవాలలో పాల్గొన్న రాజిరెడ్డిని జ్యోతి యువజన సంఘం వ్యవస్థాపకులు నాలాచెరువు దుర్గ గౌడ్, డాక్టర్ వెంకటయ్య, జగ్గ శంకరయ్య గౌడ్, శేఖర్ గౌడ్, రాజిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ



నాయకుడు నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి తలారి మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్,శివంపేట్ మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా, జ్యోతి యోజన సంఘం అధ్యక్షుడు కిష్టా గౌడ్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్ చారి, జగ్గ అశోక్ గౌడ్, కొత్త ముత్తబాయ్, జ్యోతి యువజన సంఘం సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

-2.55 కోట్లతో పలు అభివృద్ధి పనులు..

-18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా..

-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు..

పెద్దపల్లి జిల్లా,ఆర్సిఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలం ఉప్పరపల్లి, గోపరపల్లి,హరిపురం,కొలనూరు గ్రామాల్లో శనివారం రోజున 2.55 కోట్ల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు,సిసి రోడ్లకు,స్కూల్ ప్రహరీ గోడలు, శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు మాట్లాడుతూ, కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను పట్టు బొమ్మలుగా తయారు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ,తిరిగి రుణ సదుపాయం,రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు,ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్షలకు పెంపు లాంటి హామీలను నెరవేర్చమని తెలిపారు.



కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు,సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్లు చెప్పారు. అధికారంలోని వచ్చిన వెంటనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను,రోడ్లు,డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల



ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి,సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు,పలు గ్రామాల ప్రజలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్గోల్ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

-మరమ్మత్తుల కొరకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేట్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 30(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ బై పాస్ అల్గోల్ చౌరస్తా నుండి అల్లానా కర్మాగారం మీదుగా పాడై ఉన్న ప్రధాన రహదారిని శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి పరిశీలించారు గుంతలతో ఉన్న రహదారిని చూసి వెంటనే ఆర్ అండ్ బి ఎస్సి తో మాట్లాడి వెంటనే మరమ్మతుల పనులు చేపట్టాలని ఆదేశించడంతో మరమ్మతుల పనులు శనివారం ప్రారంభమయ్యాయి ఇట్టి మరమ్మతుల కోరకు కృషి చేసిన తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి కి స్థానికలు కృతజ్ఞతలు తెలయజేశారు తక్షణమే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు ప్రయాణికులు సంతోష వ్యక్తం చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పోటీకి సర్వసిద్ధం

**-షేక్ రబ్బాని ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు**

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 30(తెలంగాణ పత్రిక )



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పోటీ చేస్తుందని పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని అన్నారు ఝరాసంగం మండల పరిధిలోని పలు గ్రామలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు ఒకటి రెండు హామీలను అమలు చేసిన అవి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన అన్నారు స్థానిక సమస్యలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగానే ఉన్నామని దేశ లౌకిక విధానం, ఫెడరలిజానికి బిజెపి రూపంలో ప్రమాదం పొంచి ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులకు సరిపడ యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. యూరియా కోసం కావాలని గంటల తరబడి క్యూలైన్లలో నిలబడిన దొరకని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గ్రామీణ ప్రాంతాల్లో వర్షాలు రావడం వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఎందుకంటే ముస్లింలను దళితులను క్రిస్టియన్లను వెనుకబడిన కులాలను అణచివేయాలని దొరల పరిపాలన తరిమి కొట్టాలని మన అభ్యర్థులను గెలిపించుకొని రాజ్యాంగ పోరాటం చేసి మన హక్కులను తీసుకోవాలన్నారు చెప్పులు మోసే చేతులు కట్టుకునే దినాలు పోయాయన్నారు

# కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఆలుమగలు చెరువు పనులు ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగష్టు 30





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫానగర్ గ్రామంలోని నమాజ్ చెరువు దగ్గర శనివారం రోజున బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆలుమగలు చెరువు నింపడానికి కాల్వ పనులు ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ, ఆలుమగలు చెరువు కింద ఉన్నటువంటి దాదాపు 1000 ఎకరాలు పంట పొలాలు పండాలంటే చెరువు నిండాలని గత మూడు రోజుల క్రితం భారీ వర్షాలు కురిసిన చెరువు మాత్రం నిండకపోవడంపై స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ దృష్టికి రైతులు తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన కేటీఆర్ తన సొంత నిధులతో చెరువు నింపడానికి ముందుకు వచ్చి పనులు ప్రారంభించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలుపుతూ మా కోసం అడగగానే మా సమస్యను కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లిన కొండూరి రవీందర్ రావు కు మండల బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాప గారి వెంకటస్వామి గౌడ్ తో పాటు, గంభీరావుపేట పట్టణ అధ్యక్షుడు వెంకట యాదవ్, కమలాకర్ రెడ్డి, పిట్ల శ్రీమతి, బండ రమేష్, ఎగదండి స్వామి, రాజు, శ్రీనివాస్, ధనరాజ్ తో పాటు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎస్ఐ అధిపతి మోడరేటర్ రూబెన్ మార్క్







**-క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలు ఫలించాయి:**
**-మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వరరావు**
**-పాల్గొన్న క్రైస్తవ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్...**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్30తెలంగాణ పత్రిక :

సికింద్రాబాద్ వెస్లీ చర్చిలో వందలాది మంది క్రైస్తవ మత పెద్దలు,ప్రముఖ క్రైస్తవ సంస్థల ముఖ్య ప్రతినిధులు ఒక్కచోటకు చేరారు.క్రైస్తవుల అభ్యున్నతి,క్రైస్తవ సంస్థల ద్వారా మరింత సమాజ సేవలు అందించడం చర్చించుకున్నారు.వేర్వేరు సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తామంతా ఒకే వేదికపై కలవడం పట్ల వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.తెలంగాణ సీఎస్ఐ అధిపతి మోడరేటర్ రూబెన్ మార్క్ దక్షిణ భారత అధిపతిగా నియమితులైన సందర్భంగా శనివారం సికింద్రాబాద్ వెస్లీ చర్చిలో సన్మాన సభ నిర్వహించారు..అనంతరంఈ సత్కార సభ సీఎస్ఐ,క్యాథలిక్, ప్రొటెస్టెంట్,పెంథకోస్ట్ తదితర క్రైస్తవ సంస్థల ప్రముఖులను,క్రైస్తవ మత పెద్దలను ఒక దగ్గరకు చేర్చింది.వారంతా కలిసి కట్టుగా మోడరేటర్ రూబెన్ మార్కు పూలమాలలు,శాలువాలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వరరావు మాట్లాడుతూ యావత్ క్రైస్తవ లోకం తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుపరిపాలనను కోరుకుంటున్నదని,రాష్ట్రాభివృద్ధి,రేవంత్ రెడ్డి సమర్థవంత పాలన కోసం అండగా ఉందని రాజేశ్వరరావు తెలియజేస్తూ,ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి ని ఎన్నికల ముందు క్రైస్తవ మత పెద్దలు ఆహ్వానిం చారని,ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి పీఠం అధిరోహిస్తారని చెప్పారని,అదే నిజమైదని అన్నారు.క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలు ఫలించాయని పేర్కొన్నారు.కాగా క్రైస్తవుల్లోని పేద,మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి, సమాజాభివృద్ధికి పాటు పడే అవకాశం క్రైస్తవ నాయకులకు కూడా కల్పించాలని, క్రైస్తవ నాయకులకు మంచి పదవులు దక్కాలని కూడా ప్రార్థనలు చేయాలని మత పెద్దలను ఆయన కోరారు.క్రైస్తవ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కు అవకాశం దక్కడం హర్షనీయమన్నారు.అనంతరం



సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ (క్రిస్టియన్) యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ కే.వి.రావు మాట్లాడుతూ క్రైస్తవ జాతి అంటేనే సేవకు మారుపేరుగా పేర్కొన్నారు.సమాజ సేవలో నిమగ్నమైన క్రైస్తవులు మరిన్ని సేవలు అందించడానికి నిరంతరం సిద్ధంగా ఉంటారని,వారి సేవలను వినియోగించు కోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్రిస్టియన్ యూనివర్సిటికీ అండగా ఉన్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్,బిషప్ గొల్లపల్లి జాన్,బిషప్ అలెక్స్,బాప్టిస్ట చర్చిల అసోసియేషన్ అధ్యక్షుడు సిల్వెస్టర్,పెండకోస్ట్ చర్చిల అధిపతి దీవన్ తదితరులు పాల్గొన్నారు..

# చిన్నారి వైద్యానికి కలెక్టర్ ఆర్థిక చేయూత

**-క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం**
**-ఇద్దరికి కలిపి రూ. 1,75,000 అందజేత**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు**

రాజన్న సిరిసిల్ల ఆగష్టు 30(తెలంగాణ పత్రిక)





చిన్నారి వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్ కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు (కొడుకు, కూతురు) జన్మించారు.అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించారు. కొడుకు హైదరాబాద్ లోని దవాఖాన లో చికిత్స పొందుతున్నాడు.తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు కలెక్టర్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చిన్నారి వైద్యానికి రూ. 50 వేల చెక్కును జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు.చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు.

**క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం**

సిరిసిల్ల పట్టణానికి చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు.తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ ...బోనాల వెంకటేష్ వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు.తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు చిన్నారి,క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు

**-పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగష్టు 30:

గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని టెంపుల్ బస్ స్టాప్ వద్ద అచటెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, నిజాంపేట్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, అన్నదాతలు కోలన్ లక్ష్మి నరసమ్మ – కోలన్ యాదిరెడ్డి, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళ



దేవరుప్పుల, ఆగష్టు 30 (తెలంగాణ పత్రిక):

మండల స్థాయి టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ మేళాను మండలంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బోధించే బోధన ఉపకరణాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రదర్శించారు. విద్యార్థులకు బోధనాభ్యాసాలను తెలియపరిచే విధానాన్ని వివరించారు. కళా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల పలు విభాగాలలో తమ కళలను ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి. కళావతి, కామారెడ్డి గూడెం, కోలుకొండ ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర కుమార్, వెంకన్న ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సుహాసిని, మాలతి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష నాయకుల సమావేశం

వీణవంక ప్రతినిధి, ఆగష్టు30( తెలంగాణ పత్రిక)



వీణవంక మండల స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ నందు ఓటర్ లిస్ట్ పై అల్ పార్టీ మీటింగ్ జరిగింది.ఎంపీడీఓ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో వార్డ్ ల వారీగా ఓటర్ జాబితా తయారు చేసిన వాటి లో కుటుంబం యూనిట్ గా తీసుకొని వార్డుల వారీగా చేసిన వాటికి రాజకీయ పార్టీ ల అభ్యంతరాలు తెలియజేయడం జరిగింది. వాటిని పంచాయతీ కార్యదర్శిలు, గ్రామ కారోబార్లు తక్షణమే ప్రతి వార్డులో కుటుంబాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో ఎం శ్రీధర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ సునీల్, ఉయ్యాల నాగరాజు బీజేపీ నుండి మండల అధ్యక్షులు బత్తిని నరేష్, నాయకులు మోటం శ్రీనివాస్, దసారపు అశోక్, బిఆర్ఎస్ నుండి ఒరేం భానుచందర్, తాళ్లపల్లి మహేష్, రెడ్డి రాజుల బిక్షపతి, సంపత్,సీఐటీయూ నుండి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం అందజేయాలి

**-బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న**



ముధోల్,30ఆగష్టు(తెలంగాణ పత్రిక)

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల పంట పొలాలకు రూ. 20 వేల నష్టపరిహారం అందిం చాలని బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లోని వ్యవసాయ పంట పొలాలను రైతుల తో కలిసి పరిశీలించారు. భారీ వర్షాని కి సోయా,పత్తి,కంది, మినుము పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నా రు. పంట పొలాల్లో ఇసుకమేటలు భారీగా వేసినట్లు పేర్కొన్నారు. పంటలను సాగు చేసేందుకు రైతులు అప్పులు చేశారన్నారన్నారు.అదేవి ధంగా వ్యవసాయ రహదారులు పూర్తిగా కోతలకు గురై అద్వానంగా మారాయని ప్రభుత్వం మరమ్మ త్తులు చేయించాలన్నారు. ప్రభు త్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సర్వే చేపట్టి నష్టపో యిన రైతుల పంటపోలాలకు నష్టపరిహారం అందించాలని కోరారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక

GENERAL NEWS

## అన్ని దానాల కన్నా అన్నదానం మా ప్రసాదం

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు30 )





అన్ని దానాల కన్నా అన్నదానం మహాప్రసాదమని అల్లాదుర్గం సీఐ రేణుక అన్నారు. శనివారం రేగోడు లోని గణేష్ గడ్డ ఆలయం వద్ద ప్రతిష్టించిన వినాయకుని రేగోడు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శంకర్ గౌడ్ గణేష్ గడ్డ వద్ద ప్రతిష్టించిన వినాయకునికి పూజా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అల్లాదుర్గం సీఐ రేణుక ముఖ్య అతిథి గా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహా ప్రసాదం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య, మండల విలేకరులు మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక మండపం ఆధ్వర్యంలో కుంకుమార్చన, అన్న దానం



వేములవాడ, ఆగస్టు,30, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో శ్రీ సిద్ధి వినాయక మండపం ఆధ్వర్యంలో కుంకుమార్చన, అన్నదానం కార్యక్రమం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సిద్ధి వినాయక సంఘం సభ్యులు గోలి తిరుపతి మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాలు నుండి విద్యానగర్ సాయి నగర్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాము. అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నాము. గత కొన్ని సంవత్సరాల నుండి అన్నదానము కుంకుమార్చన నిర్వహిస్తున్నామని అన్నారు. ఇట్టి కుంకుమ పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



కోదాడ :ఆగస్టు 30(తెలంగాణ పత్రిక)

ప్రతి ఉద్యోగికీ పదవి విరమణ తప్పనిసరి అని అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ, ఛైర్మెన్ నలజాల శ్రీనివాసరావు లు అన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని యర్రారం పీఏసిఎస్ సీఈఓ జానిపాష పదవి విరమణ కార్యక్రమం లో పాల్గొనీ మాట్లాడారు. ఎర్రవరం సొసైటీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశాడని కొనియాడారు. ఎవరైనా కచ్చితంగా పదవి విరమణ చేయక తప్పదని వారు అన్నారు. అనంతరం డైరెక్టర్లు, అధికారులు శాలువాలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. నూతన సీఈవోగా మౌలాలి బాధ్యతలు స్వీకరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆడిటర్ అంబేద్కర్, వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, లాయర్ వెంకటేశ్వర్ల , డైరెక్టర్ లు యడ్లపల్లీ వెంకటేశ్వర్లు, రాధినేని శ్రీనువాస్, సుదర్శన్, బానోతు నాగరాజు, వి సైదా, జి రవి, రవీందర్ రెడ్డి, ఆశీర్వాదం, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఎంపిడిఓను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



వెల్గటూర్ ఆగస్టు 30(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపిడిఓ కృపాకర్ ని కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాశ శ్రీధర్,ఉప అద్యక్షులు హరి ప్రశాంత్ మున్నూరుకాపు అద్యక్షులు తాజా, మాజీ వార్డు మెంబర్ పాదం దుబ్బ స్వామి,ఎఎంసి డైరక్టర్ శాప్ప లింగయ్య, మాజీ వార్డు మెంబర్ సంబర్థి కోమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్ట్ 30( తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న 33 మంది స్టాఫ్ రిపోర్టర్లతో రూపకల్పన చేసిన బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో స్టాఫ్ రిపోర్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో ఎదురయ్యే సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తారని వారి సేవలు వెలకట్టలేని అని ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలతో మమేకమై ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ని అభినందించి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి శాలువాతో సన్మానించారు.

## యూరియా పంపిణి పై శివ్వంపేటలో ధర్నా

-అధికారులపై అన్నదాతల ఆగ్రహం.

-పోలీసుల జోక్యంతో ధర్నా విరమించిన రైతన్నలు.

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 30



పనులన్నీ విడిచి పెట్టుకుని, తిండి తిప్పలు లేకుండా వారం పది రోజుల నుండి యూరియా కోసం కల్లారిగేలా తిరుగుతుంటే ఇంకెన్నడిస్తరయా అంటూ అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం శివ్వంపేటలో నర్సాపూర్ -తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పొద్దున లేచి వస్తే టోకెన్లు ఇచ్చారే తప్ప యూరియా అందించక పోవడం ఏంటని అధికారులపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సాయంత్రం నాలుగు గంటలకు యూరియా బస్తాలు ఇస్తామని చెప్పి, లారీ మధ్యలోకి వచ్చిందని, యూరియా ఇచ్చే పంపుతామని సాయంత్రం వరకు నిలబెట్టుకుని, తీరా రేపు రాపోండని ఉత్తి చేతులతో ఇంటికి పొమ్మనడమెంటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీఎంకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆదివారం పొద్దునే యూరియా తెప్పించి ఇస్తామని ఏఓ లావణ్య, పీఏసీఎస్ సీఈఓ మధు యాదవ్ రైతులకు నచ్చజేప్పే ప్రయత్నం చేసిన ససేమిరా అంటూ రోడ్డుపై బైటాయించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మధుకర్ రెడ్డి తన సిబ్బందితో అక్కడికి వచ్చి రైతులను సముదాయించి రాస్తారోకో విరమింపజేశారు. అంతకు ముందు యూరియా కోసం పీఏసీఎస్ బ్యాంకు ముందు రైతులు క్యూ లైన్ లో బారులు తీరారు.ధర్నా నిర్వహిస్తున్న రైతులకు సిపిఐ సీనియర్ నాయకులు నందం సంఘీభావం ప్రకటించి రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు.

## వరద ప్రభావిత ప్రాంతాల పార్టీ నేతలతో మాట్లాడిన బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమిర్

తెలంగాణ పత్రిక- బోధన్ ఆగస్టు 30



బోధన్ నియోజకవర్గం లోని భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగడం పట్ల మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమిర్ ఆందోళన చెందారు. తమ వంతుగా పార్టీ శ్రేణులు సహాయక చర్యలు చేపట్టేలా చూడాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులకు తెలిపారు, మాజీ ఎమ్మెల్యే షకీల్ మండల పార్టీ అధ్యక్షులకు పలు సూచనలు సహాయక చర్యలు చరవాణి ద్వారా తెలియజేశారు. బోధన్ నియోజకవర్గంలో ఎడతెగని అతి భారీ వర్షాల కారణంగా మంజీరా నదికి దిగువ ప్రాంతం నుండి వచ్చే నీరు పలు గ్రామాలలోని చేరి ప్రజల గృహాలు నీటితో ముంచి జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమిర్ ఆందోళన వ్యక్తం చేశారు.? నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు మండలంలోని గ్రామాలు వరదలతో నివాసాలు పంటపొలాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం షకీల్ ఆమిర్ ప్రజల పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.?వరద ప్రభావిత గ్రామాల మండలాల చెందిన పార్టీ ముఖ్యనేతలకు షకీల్ ఆమిర్ చరవాణి ద్వారా పలు సూచనలు సహాయక చర్యలు తెలుపుతూ ఈ మేరకు అప్రమత్తం చేశారు.?వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని అలాగే ఎలాంటి ఇబ్బందులు ఉన్న సరే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.?ఈ దిశగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని పార్టీ మండల పట్టణ అధ్యక్షులకు పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమిర్ గారు సూచించారు.

## లింగన్నపేట లో రెండు బర్రెలు కోల్పోయిన పాడి రైతు

-ఎగువ మానేరు వరద తాకిడికి బలి

-ఆదుకోవాలంటూ వేడుకుంటున్న బాల ఎల్లయ్య

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 30



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన బాల ఎల్లయ్య వయస్సు ( 56) కులము (రాజక ) దంపతులు నిరుపేద కుటుంబానికి చెందిన వారమని, తమకు చేసుకోవడానికి వ్యవసాయ భూమి లేదని, ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్ రూమ్ లో నివసించుకుంటూ జీవనోపాధికై చుట్టాల మార్గంలో అప్పుసప్పుచేసి మూడు పాడి గేదెలను కొనుక్కొని జీవనోపాధి కొనసాగిద్దామని సిద్దిపేట అంగట్లో కొనుక్కొచ్చుకున్నామన్నారు. అందులో ఒక బర్రె పాలు ఇస్తుందన్నారు, రెండు బర్రెలు ఈనడానికి ఉన్నాయన్నారు. కానీ అకాల ఎగువ మానేరు నీటి ప్రవాహానికి మేతకు కట్టు మీద ఉన్నటువంటి బర్రెలు.. అట్టి ప్రవాహంలో ఒకటి కొట్టుకపోయిందని, మరొకటి నీటి ప్రవాహానికి గడ్డకు తీసుకురాలేనని, అది అక్కడే మరణించిందని, మూడవ బర్రెను మాత్రం గడ్డకు తీసుకు రాగలిగాను అని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి బర్రెలను మార్కెట్లో ఒక్కటి 130000 ఒక లక్ష ముప్పై వేలు, మరొకటి120000 లక్ష ఇరవై ఇంకా ఒకటి 85000 ఎనభై ఐదు వేలు ధరలకు తీసుకువచ్చాను అన్నారు. కానీ ఈ ఎగువ మానేరు వరద ప్రవాహానికి బర్రెలను కోల్పోవడం వల్ల అప్పుల పాలు అవుతున్నాను కాబట్టి ప్రభుత్వం నాకు జీవనోపాధికై ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారుద.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల బ్రోచర్ ఆవిష్కరణ

-బ్రోచర్ ఆవిష్కరించిన జిఎం పర్సనల్ కవిత నాయుడు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్ట్ 30 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి జిఎం పర్సనల్ ఐఆర్ %డ% పిఎం కవితా నాయుడు, జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసి ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన వివిధ పత్రికలకు సంబంధించిన 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను జిఎం పర్సనల్ వెల్ఫేర్ కవితా నాయుడు జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కవితా నాయుడు మాట్లాడుతూ సింగరేణి వార్తల సేకరణలో మీడియా ప్రతినిధులు ముందుండి కవరేజ్ అందిస్తున్నారని, జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. 33 మంది మీడియా ప్రతినిధులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్పొరేట్ కమ్యూనికేషన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉదయ్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ల నియామకం

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక)

యూత్ కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గం మరియు జన్నారం మండలం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లను నియమిస్తూ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదేశాలు జారీ చేశారు. జన్నారం మండలం లోతొర్రే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మందాడి నసేశ్వర్ ఖానాపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా నియమితులయ్యారు. అలాగే జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన షాకిర్ అలీని జన్నారం మండలం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నియమించారు.





PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఎస్సి డబ్ల్యుప ఉద్యోగులకు సెప్టెంబర్ 01నాడు క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాల అందజేత

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగష్టు 30 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : సింగరేణి సంస్థ లో ఎస్సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు 3 పద్దతులలో పదోన్నతులు లభిస్తాయి. వాటిలో 1. ఖాళీలు భర్తీచేసినప్పుడు. 2. సర్వీస్ లింక్డ్(ఎస్ ఎల్ పి) పదోన్నతులు.3. క్యాడర్ స్కీమ్ పథకాల కింద ఈ విధానాల ప్రకారం ఎస్సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు వారి అర్హత ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 1న తేదీ నాడే అందవలసిన క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాలనుఎలాంటి జాప్యం లేకుండా గడువుతేది నాడే అందజేయాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ %౭% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ ను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఎటువంటి



జాప్యం లేకుండా నిర్ణీత గడువు తేదీ నాడే అనగా 2025 సెప్టెంబర్ 1 సోమవారం నాడు సంస్థ వ్యాప్తముగా అర్హతగల 356 మంది ఎస్సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేయబడునని జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ - పిఎం శ్రీమతి కవిత నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఏరియాల వారీగా పదోన్నతి పత్రాలు పొందే ఎస్సి డబ్ల్యు ఏ ఉద్యోగుల సంఖ్య :కార్పొరేట్ : 31, కొత్తగూడెం ఏరియా: 35, ఇల్లందు ఏరియా : 13, మణుగూరు ఏరియా : 26, ఆర్జి-1 ఏరియా: 26 , ఆర్జి-2 ఏరియా : 41, ఆర్జి-3 ఏరియా : 16, భూపాల పల్లి ఏరియా : 42, శ్రీరాంపూర్ ఏరియా : 68 , మందమర్రి ఏరియా : 40 , బెల్లంపల్లి ఏరియా : 11, ఎస్టీపిపి : 7, మొత్తం : 356 మంది ఎస్సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు సెప్టెంబర్ 01. నాడు క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాల అందజేస్తాం అని అన్నారు.

# మండల అభివృద్ధి కార్యాలయం లో సమావేశం

-ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు సరిచేసుకోవాలి
- ఎంపీడీవో స్వరూప

కొడిమ్యాల : ఆగష్టు 30 (తెలంగాణ పత్రిక)

కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ నాయకులతో సమన్వయంతో ఓటర్ల జాబితాలో ఉన్న అభ్యంతరాలను సరిచేసుకోవాలని ఎంపీడీవో స్వరూప సూచించారు.శనివారం, మండల అభివృద్ధి కార్యాలయం లో ఏర్పాటు చేసిన మండల రాజకీయ పార్టీలు నాయకులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న ఓటర్ల జాబితాలోని తప్పులను సరిచేసి డబుల్ ఓట్లు లేకుండా ఒకరి



సహాయంతో ఒకరు ఓటర్ల జాబితా సరిచేయాలని చెప్పారు.ఈ సమావేశంలో ఘర్షణ వాతావరణం లేకుండా, అన్ని పార్టీల నాయకులు కలిసి చనిపోయిన ఓటర్ల వివరాలను గుర్తించి,వార్డుల వారీగా విభజించి సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో.మండల తహసీల్దార్ కిరణ్ కుమార్.ఎంపీడీవో స్వరూప.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు నారాయణ.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి.బీజేపీ మండల అధ్యక్షులు బండ నరసింహారెడ్డి.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్.టీడీపి మండల అధ్యక్షులు గుర్రం నరసయ్య.ఈ సమావేశంలో పార్టీల నాయకులు నిర్ణయాలను స్వీకరించి,సహకారంతో జాబితా సరిచేయాలని పిలుపునిచ్చారు.ఓటర్ లిస్టులో అభ్యంతరాలు స్వీకరించబడినవి ఫైనల్ పబ్లికేషన్ సెప్టెంబర్ రెండవ తేదీ ప్రచురించబడుతుంది.

# ఇందూరులో తెలంగాణలోనే అతిపెద్ద మట్టి వినాయకుడు

-ఆకట్టుకుంటున్న 54 అడుగుల ఎకో ఫ్రెండ్లీ లంబోదరుడు
-ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యూత్

విష్ణేష్, నిజామాబాద్ బ్యూరో, ఆగష్టు 30, (తెలంగాణ పత్రిక)

తెలంగాణ లోనే అతి పెద్ద 54 అడుగుల మట్టి వినాయక విగ్రహం నిజామాబాద్ లో ప్రతిష్టించారు.. నిజామాబాద్ నగరంలోని శ్రీ రవి తేజ యూత్ వారు ఈ గణనాథుడిని ఏర్పాటు చేశారు.. ఈ భారీ గణపయ్యను నిర్మించడానికి 15 రోజుల సమయం పట్టింది.. రవితేజ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నీలగిరి రాజు, ప్రధాన కార్యదర్శి తర్ల రమేష్, కోశాధికారి గైని మహేష్ లు దగ్గరుండి అన్ని పనులు చూసుకున్నారు.. ఈసారి భారీ మట్టి గణపతి ఏర్పాటుకు మొత్తం దాదాపు 10లక్షలు ఖర్చు అయ్యింది.. ఈసారి లంబోదరుని ఆకారంలో 54 అడుగుల విఘ్నేశ్వరున్ని ఏర్పాటు చేయడం



చెప్పుకోదగ్గ విషయం.. ఈ భారీ మహా గణపతిని ఆరుగురు కళాకారులు 15 రోజుల పాటు నిర్మించారు.. డెకొరేషన్ కు 14 మంది పని చేశారు.. విఘ్నాలు తొలగించే ఆ విఘ్న రాజుకే భారీ వర్షం వల్ల విఘ్నాలు ఏర్పడి కాస్త ఆలస్యం అయ్యింది.. అయినా తాను సిద్ధం అయిపోయి పూజలు అందుకుంటున్నాడు ఆ శంకర పుత్రుడు.. ప్రతీ ఏటా రవి తేజ యూత్ వారు భారీ మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తారు.. 2012 లో 36 అడుగుల మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.. ఆ పై వరుసగా పెంచుకుంటూ వస్తూ ఈసారి గతసారి 63 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పారు.. కొన్ని ఇబ్బందుల దృష్ట్యా ఈసారి 54 అడుగులకు కుదించారు.. ఆ రకంగా చూసినా కూడా తెలంగాణలోనే అతి పెద్ద మట్టి గణపతి ఇదే కావడం చెప్పుకోదగ్గ విషయం.. ఇందులో కేవలం కలకత్తా నుంచి తీసుకొచ్చిన నది మట్టి వెదురు బొంగులు గడ్డి కలకత్తా నుంచి తెచ్చిన అలంకరణ వస్తువులు మాత్రమే వాడారు..



రంగులు కూడా రసాయనం కాదు.. ఇలా నిజామాబాద్ లో భారీ ఎకో లంబోదరుని ప్రతిష్టాపనతో రవి తేజ యూత్ అసోసియేషన్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోంది...

# ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సిగ్మా ఆసుపత్రి పై తక్షణ చర్యలు

-జిల్లా వైద్యాధికారికి విన్నవించిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్
-ఆరోగ్యశ్రీ పేషెంట్ల నుండి డబ్బులు గుంజుతున్న దుస్థితి అని ఆరోపిస్తున్న ప్రజలు..

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 30

ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు వైద్యం పేరుతో అందినకాడికి దోచుకుంటున్నారని, ఇందులో భాగంగా కొన్ని ఆసుపత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇందులో భాగంగా జగిత్యాల్లోని సిగ్మా ఆసుపత్రి అవకతవకలకు పాల్పడుతున్నట్లు ప్రజలు,ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు.ఈ మధ్యనే సిగ్మా హాస్పిటల్ లో రాయికల్ కు చెందిన బైరి లక్ష్మణ్ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బంది యొక్క నిర్లక్ష్యం వల్ల చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయానికి సంబంధించి బైరి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సభ్యులకు కలిశారని తెలిపారు.అందుకుగాను ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సభ్యులు జగిత్యాల జిల్లా వైద్యాధికారి, జిల్లా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ అధికారి డా ప్రమోద్ ను కలిసి ఈ సంఘటనపై తగిన దర్యాప్తు జరిపించి, సిగ్మా ఆసుపత్రిపై తగిన చర్యలు తీసుకోవాలని,వారి కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని విన్నవించినట్టు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్వాపరాలను తెలిపారు.2025 ఆగష్టు 18న జగిత్యాల లోని సిగ్మా హాస్పిటల్ లో రాయికల్ కు చెందిన బైరి




లక్ష్మణ్ అడ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు.అడ్మిట్ అయినప్పుడు హాస్పిటల్ వైద్యులు పేషెంట్ సీరియస్ గా ఉన్నారని చెప్పి హాస్పిటల్లో అడ్మిట్ చేసుకున్నారని, పేషెంట్ కి ఆరోగ్య శ్రీ అప్రూవల్ కొరకు రెండు రోజులు ఎలాంటి ట్రీట్మెంట్ చేయకుండా ఆరోగ్యశ్రీ అప్రూవల్ వచ్చేవరకు అలాగే ఉంచారు, ఆ తరువాత రెండు రోజులు ట్రీట్మెంట్ కు సంబంధించిన మిషన్ పనిచేయడం లేదని మరలా రెండు రోజులు అలాగే ఉంచారని తెలిపారు. శనివారం రోజున అనగా 2025 ఆగష్టు 23 తేదీన పేషంటు చనిపోయాడని పేషెంట్ కుటుంబ సభ్యులకు తెలియజేశారని తెలిపారు. అంటే సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంచుకున్నారని బైరి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సభ్యులకు తెలియజేశారని తెలిపారు.అసలు హాస్పిటల్లో ఏం జరిగింది, అసలు ట్రీట్మెంట్ చేసిన డాక్టర్ ఎవరు, పేషంటు ఎందుకు చనిపోయారు ఈ సంఘటనపై తగు విధమైన దర్యాప్తు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలియజేశారు. అందుకుగాను ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సభ్యులు జగిత్యాల జిల్లా వైద్యాధికారి, జిల్లా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ అధికారి డా ప్రమోద్ ను కలిసి ఈ సంఘటనపై తగిన దర్యాప్తు జరిపించి, సిగ్మా ఆసుపత్రిపై తగిన చర్యలు తీసుకోవాలని,వారి కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని విన్నవించినట్టు తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు తగిన న్యాయం జరిపిస్తామని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సంస్థ ఆ కుటుంబం సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో చైర్మన్ ఐలేని శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, నేషనల్ కన్వీనర్ జగదీష్, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ప్రభాకర్, జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నారెడ్డి, జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రకాష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ సంగేపు ముత్తు, జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ తునికి రాజేష్, కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు అల్లరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముల పేటలో దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్



వీణవంక ప్రతినిధి, ఆగష్టు 30 ( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో తెలంగాణ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, శ్రీరాముల పేట గ్రామానికి చిన్ననాటి మిత్రుడైన కురుమిండ్ల ప్రభాకర్ తండ్రి స్వామి ఇటీవల మృతి చెందగా, శనివారం వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట వారి పదవ తరగతి మిత్ర బృందం చాంద్ పాషా, జబ్బర్, నరసింహ చారి, వినయ్, తిరుపతి, రమేష్, రాజేందర్, రాంబాబు, ఇసాక్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరా, నాని యూత్ వినాయకుణ్ణి దర్శించుకున్న.. శైలేందర్ రెడ్డి




వెల్గటూర్ ఆగష్టు 30(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండల కేంద్రంలోని వీరా, నాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా ఈ రోజు వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి వీరా, నాని యూత్ మహాగణపతిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శైలెందర్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతిని శాలువాలతో సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, పాషిగామా మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి, గుండాటి రాజేశ్వర్ రెడ్డి, పంబాల రాజేందర్, మన్నె జితేందర్, గుంత శ్రీనివాస్, గట్ల కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక పూజలో పాల్గొన్న శివయగూడెం దంపతులు

(తెలంగాణ పత్రిక ఆగష్టు 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రఘునాథపాలెం మండలం, శివయగూడెం గ్రామంలో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బానోత్ రమేష్,రజిత, కావ్య శ్రీ పూజలో కూర్చొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.గ్రామంలోని యువతీ యువకులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, భక్తిశ్రద్ధలతో పూజలు



నిర్వహించి వినాయకుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ తమ కుటుంబాలపై ఉండాలని ప్రార్థించారు. పూజా స్థలమంతా గణనాథుని నామస్మరణతో మార్మోగి భక్తి వాతావరణాన్ని మరింత చైతన్యవంతం చేసింది గ్రామ పెద్దలు, స్థానికులు, యూత్ సభ్యులు కలిసి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట

కాటారం ఆగష్టు 30

కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో శనివారం రోజున తెనుగు వాడలో గల గణపతి దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. అనంతరం



మాట్లాడుతూ%ౌ% అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసిన యువకులని అభినందిస్తూ.. ఇలాంటి గొప్ప గొప్ప కార్యాలు చేపట్టాలని అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పకార్యామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్,వంతకాని సద వలి, నరిదెడ్డి శ్రీనివాస్, మెడిగడ్డ దుర్గారావు, అన్నావేనా ప్రదీప్, అన్నావేనా రవీందర్, కామిడి ప్రమోద్, తుటి మనోహర్, గాజుల విక్రమ్ కుమార్, జిమ్మిదా వంశీ, కొండపర్తి, మురహరి,సోదరి తిరుమలేష్,చిగురు సమ్మయ్య, కట్కామ్ సదయ్య,కట్కామ్ మాధవరెడ్డి, శనిగరం సాగర్, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# చైనాకు ప్రధాని మోడీ

హైదరాబాద్: జపాన్‌లో రెండు రోజుల పర్యటనంతరం ప్రధాని మోడీ చైనాకు చేరుకున్నారు. టియాంజిన్‌లో ఆగస్టు 31 %-% సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంగై సహకార సంస్థ (ఎస్‌సిఓ) శిఖరాగ్ర సమావేశానికి హాజరకానున్నారు. అమెరికా విధించిన 50 శాతం సుంకాలు అమల్లోకి వచ్చిన తర్వాత జరుగుతున్న సమావేశం కావడంతో ఈ సమ్మిట్ భారత్‌కి చాలా కీలకమని చెప్పుకోవచ్చు. ఈ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా హాజరుకానున్నారు. కాగా, ఈ షాంగై సహకార సంస్థలో 10 సభ్య దేశాలున్నాయి. వాటిల్లో భారత్, బెలారస్, చైనా, ఇరాన్, కజకిస్తాన్, కిర్గిజిస్తాన్, పాకిస్తాన్, రష్యా, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌లు ఉన్నాయి. ఈ సమావేశానికి ఈ దేశాధినేతలు హాజరుకానున్నారు.

# మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

హైదరాబాద్,ఆగస్ట్30 :

జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పటు-÷-నంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజకవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు-. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పోలీసుల సేవలు మరువలేనివి

-మానవ హక్కుల సహాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సలీమ్




కామారెడ్డి ఆగస్టు 30

పోలీసుల సేవలు మరువ లేనివని మానవ హక్కుల సహాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సలీమ్ అన్నారు. శనివారం హుమాన్ రైట్ హెల్ప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఎస్పీ చైతన్య రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు నిరంతరం రాత్రి అనక పగలనక కష్టపడి పని చేస్తున్నారన్నారు. పోలీసుల సేవలు మరువలేనివని ప్రజల కోసం నిరంతరం అండగా ఉంటూ పని చేస్తున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కామారెడ్డి పోలీసుల సేవలు అభినందనీయమన్నారు. పోలీస్ సేవలకు గాను పుష్పగుచ్చ మిచ్చి ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ ఈక శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఎస్పీ చైతన్య రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ దేశసేవకే ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో హుమన్ రైట్స్ మహిళా చైర్మన్ షబానా, ఉమెన్ రైట్స్ రాష్ట్ర సలహాదారు కేతు రమణారెడ్డి, జోనల్ అధ్యక్షుడు ప్రదీప్, జిల్లా అధ్యక్షులు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, కామారెడ్డి మహిళా కార్యదర్శి సట్ల జమున, కార్యదర్శి అనిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు అల్స బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్, కార్యదర్శి షేక్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి కురిమెల్ల శంకర్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ఆగస్టు 30 తెలంగాణ పత్రిక)

జర్నలిస్టుల సమస్యలను పట్టించుకునే, వారి సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడిగా పేరుపొందిన కురిమెల్ల శంకర్ మరోసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జర్నలిస్టు వృత్తిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రెండవసారి పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు సహచర జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.జర్నలిస్టుల కోసం అంకితభావం జర్నలిజం వృత్తిలో ఎదురయ్యే సమస్యలు, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన శిక్షణ, సంఘీభావం – ఇవన్నీ ఒకే వేదికపై అందించేందుకు కురిమెల్ల శంకర్ కృషి చేస్తారని జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. గత పదవీకాలంలో జర్నలిస్టుల పక్షాన ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, న్యాయపరమైన సహాయం అందించడంలో, వృత్తి అభివృద్ధి కోసం శిక్షణా శిబిరాలు నిర్వహించడంలో ఆయన చూపిన చొరవ విశేషం.



కొత్త కమిటీలు – కొత్త ఉత్సాహం జిల్లాలోని ప్రతి మండలంలో, ప్రతి నియోజకవర్గంలో జర్నలిస్టు కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కురిమెల్ల శంకర్ తెలిపారు. నిబద్ధతగల, నిజాయితీతో వృత్తిని కొనసాగించే జర్నలిస్టులను యూనియన్ అక్కున చేర్చుకుంటూ పెద్ద కుటుంబంలా ముందుకు నడిపిస్తామని స్పష్టం చేశారు. శిక్షణా కార్యక్రమాలు త్వరలోనే జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ మీడియా వాడకం, వృత్తి నైతిక విలువలు, న్యాయపరమైన అవగాహన వంటి అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. ఇది యువ జర్నలిస్టులకు మాత్రమే కాకుండా అనుభవజ్ఞులైన జర్నలిస్టులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం జర్నలిస్టులు ఎదుర్కొనే కష్టాలను తగ్గించడానికి, ప్రభుత్వ స్థాయిలో వారికి అందాల్సిన సౌకర్యాలు, భద్రత, గుర్తింపు కల్పించడానికి యూనియన్ శ్రమిస్తుందని శంకర్ తెలిపారు. జర్నలిస్టుల ఏకతైకతే వారి బలం, జర్నలిజం సమాజంలో ప్రజాస్వామ్యానికి అద్దం పట్టే వృత్తి అని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన కురిమెల్ల శంకర్‌కు జర్నలిస్టు వర్గం శుభాకాంక్షలు తెలుపుతూ, యూనియన్ మరింత బలంగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

# ఆపత్కాలంలో అండగా ఎంపీ అర్వింద్ ధర్మపురి

-అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు నిత్యావసర కిట్ల పంపిణీ

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 30, (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, ఇందల్ వాయి మండలాల్లో వర్షాలు, వరదల కారణంగా తీవ్ర నష్టం జరిగింది. అయితే, నిరాశ్రయులైన ప్రజలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి తన ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచారు.. వర్షాలు, వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తల చేతుల మీదుగా నిరాశ్రయులైన ప్రజలకు నిత్యావసర కిట్లను అందించారు.. ఇలాంటి కష్టకాలంలో అండగా నిలిచిన ఎంపీ అర్వింద్ ధర్మపురికు ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..



# ఆందోళన చెందొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

– వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 30 (తెలంగాణ పత్రిక):

గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా నీట మునిగిన పంట పొలాలను, శిథిలమైన రోడ్లను, వరద ప్రభావిత ప్రాంతాలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులెవరూ అధైర్య పడవద్దని పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ విషయమై



ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ మరియు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి లు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి, పిఏసిఎస్



చైర్మన్ రత్నాకర్ రావు, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, మాజీ ఎంపీపీ లలితభోజన్న, ప్రధాన కార్యదర్శి సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సయ్య, నాయకులు లింగారెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# 30 కేజీల గంజాయి పట్టివేత

-శివం ఉపాధ్యాయ, ఐపిఎస్, ఏఎస్పీ ఏటూరునాగారం

తెలంగాణ పత్రిక వాజేడు ప్రతినిధి ఆగస్టు 30

వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 30kg ల గంజాయి పట్టివేత వాజేడు ఎస్సై మరియు వారి సిబ్బంది పట్టుకున్నారని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తెలియజేశారు. ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ, శనివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో వాజేడు ఎస్ఐ కి 7 గురు వ్యక్తులు,నాలుగు మోటార్ సైకిల్ పై ప్రభుత్వ నిషేధిత గంజాయి తీసుకొని వెంకటాపురం వైపు నుండి ఏటూరునాగారం వైపు వెళ్తున్నారని నమ్మదగిన సమాచారం రాగ, తనకు వచ్చిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపి వారి ఆదేశాల ప్రకారం, వాజేడు మండలం లోని మండపాక వద్ద వాజేడు ఎస్సై తన సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా శనివారం సుమారు 9.30 గంటల సమయంలో వెంకటాపురం వైపు నుండి ఏటూరునాగారం వైపు ఏడుగురు వ్యక్తులు 4 మోటార్ సైకిల్ లపై రావడం గమనించిన వాజేడు ఎస్సై మరియు వారి సిబ్బంది తో ఒక్కసారిగా రోడ్డు పైకి వచ్చి వారిని ఆపుటకు ప్రయత్నిస్తుండగా ముందున్న మోటార్ సైకిల్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొనగా, ఇది గమనించిన వెనకాల ఉన్న మూడు మోటార్ సైకిల్ ల పై ఉన్న వ్యక్తులు పోలీసులను చూసి ముందున్న మోటార్ సైకిల్ లను ఆపడం గమనించి వారి వద్ద ఉన్న బ్యాగు లని అక్కడే పడేసి వారి మోటార్ సైకిళ్లను వెనక్కి తిప్పుకొని పారిపోయారు. పట్టుబడిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వివరాలు అడగగా తోగరి విష్ణువర్ధన్, జంజీర్ల రేవంత్ , గోదావరిఖని 8 ఇంక్ లైన్ కాలనీ అని తెలిపినారు, వాజేడు ఎస్సై తర్వాత వారిద్దరిని మీ వద్ద ఉన్న బ్యాగులో ఏమున్నది మరియు పారిపోయిన మూడు మోటార్ సైకిళ్లపై వ్యక్తులు ఎవరు వారు ఇక్కడ పడేసిన బ్యాగులలో ఏమి ఉన్నాయి అని అడగగా, వారిద్దరూ వారి వద్ద ఉన్న బ్యాగులలో మరియు మిగతా మూడు మోటార్



సైకిల్ పై ఉన్నవారు పడి వేసిన బ్యాగులలో గంజాయి ఉందని అందుకే మీరు మమ్మల్ని పట్టుకోగానే వారు పారిపోయి నారు అని తెలియజేశారు నంతరం పోలీసులు వారిని విచారించగా వీరు మొత్తం ఐదుగురు స్నేహితులు మేకల మహేందర్, కొల్లి అజయ్, జంజిర్ల రోహిత్, జంజీర్ల బాలాజీ,రుత్విక్ వారికి గంజాయి తాగడం మరియు గంజాయిని తీసుకొని వచ్చి గోదావరిఖని చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కువ డబ్బులకు అమ్మే అలవాటు ఉందని మరియు అలా అమ్మగా వచ్చిన డబ్బులతో జలసాలు చేయడం మరియు గంజాయి తాగడం లాంటి అలవాట్లు ఉండి వీరందరూ కలిసి 18 వ తారీకున గోదావరిఖని 8 ఇంక్ లైన్ నుండి వారి స్నేహితుడు చెప్పిన వివరాల ప్రకారం ఒడిస్సాకు వెళ్లి అక్కడ ఒక వ్యక్తిని కలిసి అతని వద్ద నుండి లక్ష 15 వేల రూపాయలకు 30 కేజీల గంజాయి కొనుక్కుని ఐదుగురు కలిసి తిరిగి వస్తుండగా శనివారం ఉదయం వారి మోటార్ సైకిల్ లలో ఒకటి కొంచెం ప్రాబ్లం ఇవ్వగా, వారు మరొక ఇద్దరికీ ఫోన్ చేసి వీరు గంజాయి తీసుకొని వస్తున్నారని వీరి మోటార్ సైకిల్ చెడిపోయినదని వారిని రమ్మని చెప్పగా వారిద్దరూ శనివారం ఉదయం ఎనిమిదిన్నర గంటల వరకు వెంకటాపురం చేరుకొని అక్కడి నుండి ఏడుగురు కలిసి నాలుగు మోటార్ సైకిల్ పై వస్తుండగా ఇక్కడ వాజేడు ఎస్ఐ పట్టుకోవడం జరిగినది, పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు మరియు పారిపోయిన వ్యక్తుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న గంజాయి సుమారు 29.829 కేజీ ల గంజాయి దొరికిందని పట్టుబడిన గంజాయి విలువ సుమారు లక్షల 15 వేల రూపాయలు ఉంటుందని మరియు పారిపోయిన నేరస్తుల వివరాలు మేకల మహేందర్, అజయ్, జంజిర్ల రోహిత్, జంజిర్ల బాలాజీ మరియు ఋత్విక్ పై వారందరిది 8 ఇంక్లైన్ కాలనీ గోదావరిఖని కి చెందినవారు. వీరి పైన.ఎన్ డీపీస్.చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది. అదేవిధంగా పారిపోయిన నేరస్తులను పట్టుకోవడం కోసం ఒక టీం ను ఏర్పాటు చేసి పంపించడం జరుగుతుంది. సమాచారం రాగానే సత్వరంగా స్పందించి నేరస్తులను పట్టుకున్న వాజేడు పోలీసులను అభినందించడం జరిగిందని ఏటూర్ నగరం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com